# ఎల్ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మాణాలు.. ఎయిర్ చీఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ , అక్టోబర్ 4**

వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.

మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వెళ్లే మీడియం-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిజైల్స్ (ఎంఆర్ఎస్ఏఎం), ఆకాష్ మిసైల్ సిస్టమ్ ను ప్రవేశపెట్టే ప్రక్రియ జరుగుతోందన్నారు.
భారత్ అనవసరంగా దాడులకు వెళ్లదని, మనల్ని వెనక్కి నెట్టే ప్రయత్నం చేసినప్పుడే దానికి దీటుగా స్పందించాల్సి వస్తుందని పరోక్షంగా చైనాను ఉద్దేశించి అన్నారు. అందుకు సంబంధించిన తమ ప్లాన్స్ తమకు ఉంటాయని చెప్పారు. వారికంటే మనం మంచి శిక్షణ ఇవ్వగలుగుతున్నామని కచ్చితంగా చెప్పగలనని అన్నారు. టెక్నాలజీ పరంగా ప్రస్తుతానికి కొంత వెనకబడినప్పటికీ దానిని అధిగమిస్తామన్నారు. ప్రొడక్షన్ రేట్లకు సంబంధించి కొంత వెనకబడినా పురోగమిస్తామన్నారు. వీటికి సమయం పడుతుందని, రాత్రికి రాత్రే అన్నీ పూర్తికావని చెప్పారు.

## నా ఫామ్‌హౌస్ రూల్‌కు వ్యతిరేకంగా ఉంటే

# కూల్చి వేస్తా..

**హైదరాబాద్, అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

తన ఫామ్‌హౌస్ కూల్చాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారని.. తన ఫామ్ హౌస్ రూల్‌కు వ్యతిరేకంగా ఉందంటే తానే కూల్చి వేస్తానని మాజీమంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తానే బాధ్యత తీసుకుని కూల్చుతానని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై పట్నం మహేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రూల్ ప్రకారమే ఉందని అధికారులు ఒక రిపోర్ట్ ఇచ్చారని గుర్తుచేశారు. ఇల్లీగల్ అంటే కేటీఆర్ రావాలని.. తానే వచ్చి కూల్చుతానని సవాల్ విసిరారు. తన ఫామ్ హౌస్ లీగల్‌గా ఉందని అన్నారు. అక్కడ మామిడి తోట వ్యవసాయం ఉందని తెలిపారు. అధికారులను అడిగే తానే కట్టానని పట్నం మహేందర్ రెడ్డి తేల్చిచెప్పారు.
తన ఫామ్ హౌస్ బఫర్ జోన్‌లో లేదు %ఖీూ%లో లేదని అన్నారు. అధికారులు వచ్చి లీగల్‌గా ఉందని చెప్పారని అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, సబితా, హరీష్ రావు ఎవరి ఫామ్ హౌస్ ఇల్లీగల్‌గా ఉన్నా కూల్చాల్సిందేనని చెప్పారు. 111జీఓ రాష్ట్రం పరిధిలో లేదని అన్నారు. అది సుప్రీంకోర్టు పరిధిలో ఉందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 111జీవో పై ముందుకు వెళ్లాలని మహేందర్ రెడ్డి వెల్లడించారు.

## ఇద్దరు డిప్యూటీ సీఎంల మధ్య

# సనాతన వార్

సనాతన ధర్మంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసి విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ కొందరు సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, కొందరు వైరస్‌తో పోల్చారని.. ఇటువంటివి సరికాదంటూ ఉదయ్ నిధి స్టాలిన్ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయ్ నిధి స్టాలిన్ స్పందిస్తూ.. వెయిట్ అండ్ సీ అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు తాము ఏ మతానికి వ్యతిరేకం కాదని డీఎంకే నేతలు వరుస ప్రకటనలు విడుదల చేశారు. మతం పేరుతో మూఢనమ్మకాలు, మోసాలకు తాము వ్యతిరేకమని తెలిపారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే వ్యక్తులు తమిళనాడు నుంచి తుడిచిపెట్టుకుపోయారంటూ డీఎంకే సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ పేర్కొన్నారు.
పవన్ ఏమన్నారంటే..

సనాతన ధర్మాన్ని కొందరు వైరస్‌తో పోలుస్తున్నారని, ఇది ఎంతమాత్రం సహేతుకం కాదన్నారు. సనాతన ధర్మం ఇతర మతాలు, ధర్మాలను ద్వేషించదన్నారు. ఎవరైనా సనాతన ధర్మాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తే వారే తుడిచిపెట్టుకుపోతారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా సనాతన ధర్మంపై విమర్శలు మానాలని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా సనాతన ధర్మాన్ని నాశనం చేయలేరని, అలా చేస్తే మీరే తుడిచిపెట్టుకుపోతారని.. తిరుపతి బాలాజీ పాదాల చెంత నుంచి చెబుతున్నా అంటూ పవన్ కళ్యాణ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, చట్టాన్ని అమలు చేసేందుకు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించడానికి, దాని విశ్వాసాలకు హాని కలిగించే చర్యలను నివారించడానికి బలమైన చట్టం అవసరమిన, తక్షణమే ఈ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు ప్రతి ఏడాది ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని పవన్ కళ్యాణ్ కోరారు. తన ప్రసంగంలో డీఎంకే పార్టీ పేరును, ఆ పార్టీ నాయకుల పేర్లను ప్రస్తావించనప్పటికీ.. ఆ పార్టీ నేతలు పవన్ వ్యాఖ్యలపై స్పందించారు.

డీఎంకే రియాక్షన్..
జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో పాటు ఎన్డీయే కూటమిపై డీఎంకే సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే వ్యక్తులు తమిళనాడు నుంచి తుడిచిపెట్టుకుపోయారని అన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే వారు సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడు నుండి తుడిచిపెట్టుకుపోయారని, డీఎంకే క్లీన్‌స్వీప్ చేసిందన్నారు. బీజేపీ ఒక్కసీటును గెలుచుకోలేదని తెలిపారు. తాము అందరికీ సమాన హక్కులు ఉండాలని మాట్లాడుతున్నామని, మనుధర్మం గురించి మాట్లాడే వారు ఏ కులానికి చెందిన వారైనా ఆలయాల్లో పూజారులుగా ఉండేందుకు వీలు కల్పించే చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేయాలని ఇళంగోవన్ పేర్కొన్నారు. సనాతన ధర్మంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. పక్కనే ఉన్న తమిళనాడులోని డీఎంకే నేతలు తీవ్రస్థాయిలో స్పందిస్తున్న నేపథ్యంలో జనసేన నేతలు ఎలాంటి కౌంటర్ ఇస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.

# అతివలకు అండగా.. ఇందిరా మహిళా శక్తి

**మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు**
**చిన్న చిన్న వ్యాపారాలకు లోన్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వం**
**స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు రూ.18 వేల కోట్లు కేటాయింపు**
**ఇప్పటికే 50 శాతం యూనిట్లకు రుణాలు**

**హైదరాబాద్, అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

నైపుణ్యం ఉన్నా.. ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇంటికే పరిమితమైన గ్రామీణ ప్రాంత మహిళలకు అవకాశాలు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మహిళల స్వయం ఉపాధికి బాటలు వేయడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా యూనిట్లు మంజూరు చేస్తోంది.ఇందులో భాగంగా 63 లక్షల మంది మహిళలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి పథకానికి' శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా స్త్రీ నిధి, బ్యాంకులతో లింక్ చేసి లోన్లు మంజూరు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేసుకునేందుకు రూ.18.50 వేల కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా 99,685 స్వయం సహాయక సంఘాలకు రూ.8,569.16 కోట్లు మంజూరు చేసింది.

12 రకాల యూనిట్లు

మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ సెంటర్లతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్న తరహా పారిశ్రామిక పార్క్‌ను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామైక్య సంఘాలు, స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కోసం 12 రకాల యూనిట్లు మంజూరు చేస్తోంది.

ఇందులో పాడి పశువులు, మీ - సేవా కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్, కుటీర పరిశ్రమలు, ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు, మిల్క్?పార్లర్లు, అమ్మ క్యాంటీన్లు, క్యాటరింగ్, బ్యూటీషియన్, ప్రింటింగ్, సౌండ్ సిస్టమ్, డెకరేషన్, టెంట్ హౌస్‌ల నిర్వహణ వంటి యూనిట్లు ఉన్నాయి. వీటితో పాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో సైతం మహిళలకు శిక్షణ ఇస్తున్నారు.

మైక్రో, స్మాల్ ఇండస్ట్రియల్ పార్క్‌ల ఏర్పాటుకు చేయూతనందించనున్నారు. ఈ పథకంలో మహిళల బృందానికి రూ.20 లక్షల వరకు రుణం ఇస్తున్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5 వేల గ్రామీణ సంఘాలకు, ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరేలా కార్యాచరణ రూపొందించింది. రాబోయే ఐదేండ్లలో 25 వేల సంస్థలకు విస్తరింపచేసే దిశగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా స్కూల్ యూనిఫాంలు కుట్టే పనిని మహిళా సంఘాల సభ్యులకు అప్పగిస్తున్నారు. ఇందుకోసం జతకు రూ.50 నుంచి రూ.75 ఇవ్వనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 29,680 మహిళా సభ్యులకు సుమారు రూ.50 కోట్ల లబ్ధి చేకూరుతుంది. అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సాశానిటేషన్, రిపేర్లు, నిర్వహణ మహిళా సంఘాల ద్వారానే చేపట్టనున్నారు. పాఠశాల నిర్వహణ కమిటీని సైతం మహిళా సంఘాల ప్రతినిధుల నేతృత్వంలో నిర్వహించనున్నారు. దిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రుణ బీమా పథకాన్ని సైతం అమలు చేస్తున్నారు. సభ్యురాలు మరణించినపుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.50.41 కోట్లను కేటాయించింది. ఈ పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని 18 నుంచి 60 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు రూ. 10 లక్షల చొప్పున లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తున్నామన్నారు.

మహిళలకు నైపుణ్య శిక్షణ

మహిళలకు ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి వారికి ఆ రంగంలో నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఓఎన్డీసీ, బిగ్ బాస్కెట్ వంటి ఈ -కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచనున్నారు. అంతేకాకుండా సంఘాలు ఉత్పత్తి చేసే ఒకే రకమైన వస్తువులను జిల్లా కేంద్రంలో ఒక పాయింట్‌కు చేర్చి అక్కడే ప్రాసెసింగ్ సదుపాయంకల్పించనున్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో ఒక సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తారు. ఆయా సంఘాల ఉత్పత్తులకు అవసరమైన మార్కెట్ లింకేజీ ఏర్పాటు చేస్తారు. స్వయం సహాయక సంఘాలను ఐఐటీలు, ఐఐఎం, ఐఎస్‌బీ, ఐఆర్ఎంఏ వంటి సంస్థలతో అనుసంధానించనున్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక మినీ పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.

# అభివృద్ధి చేస్తుంటే విమర్శలా

వ్యక్తం చేశారు. మూసీ దుర్వాసన కారణంగా లక్షలాది మంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారితో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సబర్మతి, నమామి గంగే ప్రాజెక్టులు చేసినట్లుగానే మూసీని ఎందుకు ప్రక్షాళన చేయొద్దనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

మూసీ నిర్వాసిత ప్రజలు ప్రభుత్వానికి సహకరించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. రాజకీయంగా విమర్శించే వాళ్లు విమర్శిస్తూనే ఉంటారని కానీ ప్రజల ఆరోగ్యం కోసం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామన్నారు. తర్వాత ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు ఉంటాయో అనేది ఆలోచించకుండా కేవలం ప్రజల ప్రయోజనార్థమే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులు ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోకుండా కేసీఆర్ కాళేశ్వరం నిర్మిస్తే అది కాస్తా కూలిపోయి రూ.2 లక్షల కోట్లు నీటిపాలైందన్నారు.

డీపీఆర్ సిద్ధం కాకముందే ఇవేం ఆరోపణలు?

మూసీ సుందరీకరణ కోసం రూ.1.50 లక్షల కోట్లా అని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. డీపీఆర్ సిద్ధం చేయకముందే కేటీఆర్ ఆ ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కావాలనే ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే విమర్శలు చేస్తున్నారని కానీ ఎట్టి పరిస్థితుల్లో మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు.

## గత పాలకులు ఒక్క ఆర్టీసీ బస్సు కొనలే..

# ఒక్క ఉద్యోగం ఇవ్వలే

**హైదరాబాద్, అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

గత పదేళ్లలో పాలకులు ఒక్క ఆర్టీసీ బస్సు కొనలేదని.. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. రిటైర్డ్ ఈడీని నియమించి ఆర్టీసీ ఉనికికే ప్రమాదం తెచ్చే కుట్ర చేశారన్నారు.
ఇప్పటి వరకు ఆర్టీసీలో 94 కోట్ల మంది మహిళలు.. 3వేల 500 కోట్ల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారన్నారు. నిజామాబాద్ లో 67 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామన్న మంత్రి.. 13 బస్సులను ప్రారంభించినట్లు తెలిపారు. నిజామాబాద్ బస్ స్టాప్ లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మంత్రి పొన్నం ప్రభాకర్

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

భారీఎత్తున ఆటోమేటెడ్ ఆయుధాలు, ఏకే 47 సహా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. బస్తర్ ప్రాంతంలో ఈ ఏడాది 170మందికి పైగా మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.
అలాగే సెప్టెంబర్ 03వ తేదీన ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో భారీ ఎన్‌కౌంటర్‌లో జరిగింది. బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మావోలు ఉన్నారని అందిన సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారని చెప్పారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎదురు కాల్పులకు దిగారు.. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోలు మృతిచెందారని అధికార వర్గాలు తెలిపాయి. ఘటన స్థలంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 303 సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్‌తోపాటు 12 తుపాకులు దొరికినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు

# అంకురార్పణ.

సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీన లగ్నం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

## రుణమాఫీ చేసి తీరుతాం.. ఏ ఒక్క రైతు అధైర్యపడొద్దు

అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. కష్టమైనా.. ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని మరోసారి స్పష్టంచేశారు. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడించారు.
కచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని తేల్చిచెప్పారు. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. భారతదేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నామని చెప్పారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారని తెలిపారు. ఈ సీజన్లో రైతులు ఎక్కువగా సన్నధాన్యాన్ని పండించారన్నారు. 500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్నధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కేటీఆర్ విమర్శలు ఇవే...

కాగా.. రైతు రుణమాఫీకి సంబంధించి మంత్రి తుమ్మలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 20 లక్షల మందికి రుణమాఫీ కానే కాలేదన్న వ్యవసాయ మంత్రి ప్రకటనతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందన్నారు. వందశాతం రుణమాఫీ పూర్తిచేశామని విర్రవీగిన ముఖ్యమంత్రివన్నీ డొల్లమాటలేనని ఇంకోసారి తేలిపోయిందని విమర్శించారు. ఓవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని దగా చేసి.. మరోవైపు 10 నెలలైనా 20 లక్షల మందికి మోసం చేశారన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారిక లెక్కల ప్రకారమే 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో అని అన్నారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదని.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబంధుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోలేని శాపం అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# భద్రాచలంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**హైదరాబాద్, అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ( వారి సన్నిధిలో కొలువైన శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఉదయం అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేస్తారు. అమ్మవారికి ఈనెల 12వ తేదీ వరకు రోజుకో అలంకరణ చేయనున్నారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. 12న విజయదశమి సందర్భంగా భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం, విజయోత్సవం, ఆయుధపూజ, శ్రీరామ్‌లీలా మహోత్సవం నిర్వహించనున్నారు. అక్టోబర్ 17న శబరి స్మృతియాత్ర సైతం నిర్వహించనున్నారు.
రోజుకో అలంకారంలో అమ్మవారి దర్శనం..
శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు రోజుకో అలంకారంలో శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈరోజు ఆదిలక్ష్మి, 5న సంతానలక్ష్మి, 6న గజలక్ష్మి, 7న ధనలక్ష్మి, 8న ధాన్యలక్ష్మి, 9న విజయలక్ష్మి, 10న ఐశ్వర్యలక్ష్మి, 11న వీరలక్ష్మి, 12న మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిస్తారు. ఈ రోజు నుంచి 12వ తేదీ వరకు తిరువీధి సేవలు, సంక్షేప రామాయణహవనం నిర్వహిస్తారు.
కాగా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్రకూట మండపంలో శ్రీరామాయణ మహా పారాయణం గురువారం ప్రారంభమైంది. స్వామి వార్లను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపంలో కొలువుదీర్చారు. పారాయణం చేసే స్థానాచార్యులు స్థలశాయి, వేద పండితులకు ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేష వస్త్రాలను అందజేశారు. తొలిరోజు బాలకాండ పారాయణంతో క్రతువు వైభవంగా ప్రారంభమైంది. రెండో రోజైన శుక్రవారం అయోధ్యకాండ పారాయణం చేయనున్నారు.

రామాలయంలో గురువారం స్వామి వారి నిత్యకల్యాణ వేడుక నేత్రపర్వంగా సాగింది. తెల్లవారుజామున గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం చేశారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



# జీహెచ్‌ఎంసీని నాలుగు కార్పొరేషన్లుగా విభజిస్తాం : కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

**పెరుగుతున్న జనాభా దృష్ట్యా నిర్ణయం**
**ప్రజా ప్రయోజనాల కోసమే డెసిషన్**
**30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు**
**ట్రిపుల్ ఆర్ సగం తెలంగాణను కవర్ చేస్తది**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని నగరం జనాభా రోజురోజుకూ పెరిగిపోతున్నదని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా జీహెచ్‌ఎంసీని నాలుగు కార్పొరేషన్లు విభజించబోతున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ హైదరాబాద్ నోవాటెల్ లో నిర్వహించి అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ లో ఆయన మాట్లాడుతూ.. దాదాపు రూ. 30 వేల కోట్ల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించబోతున్నామని ఈ రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్ గా మారబోతోందని చెప్పారు. ట్రిపుల్ ఆర్ సగం తెలంగాణను కవర్ చేస్తుందని, వచ్చే నవంబర్ టెండర్లు పిలుస్తామని వివరించారు.

# నిరుద్యోగులకు పోలీస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**మహబూబాబాద్ జిల్లా /గంగారం/ అక్టోబర్ 4(అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాద్ కేకన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు వారు మెగా జాబ్ మేళా ఈనెల 8నమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ఏబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు గంగారం ఎస్సై బి రవికుమార్ తెలిపారు ఈ జాబ్ మేళా కు దాదాపు 40పైగా కంపినీలు 2000పైచిలుకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు కనీస వేతనం రూ 12 వేల నుంచి ఉద్యోగాలు పారంభమవుతాయన్నారు కనీస విద్యార్హత పదోతరగతి నుంచి ఇంటర్ డిప్లొమా ఐటిఐ డిగ్రీ ఎంబిఎ ఎంసీఏ బిటెక్ ఫార్మసీ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కలవు ఏజెన్సీ ప్రాంతాల్లో యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని ఉద్యోగస్తులగా మారాలన్న కాంక్ష తో మన జిల్లా ఎస్పీ ఈకార్యక్రమాని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆశక్తి గల నిరుద్యోగ యువకులు ఈనెల 7 లో పు గంగారం పోలిస్ స్టేషన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు వివరాలకై గంగారం ఎస్సై 8712656986 పోలిస్ స్టేషన్ 8712656967 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పనిచేసేవారికి పట్టం కట్టండి...!

## తండ్రి కోసం తనయుడు ప్రచారం.

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, అక్టోబర్ - 04 (అక్షరం న్యూస్):**

ఆర్.సి.ఇంచార్జ్. టి. ఎన్. స్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం (మహాసభ) జిల్లా అధ్యక్ష ఎన్నికలు ఈ నెల 13 ఆదివారం జరుగతున్న తరుణంలో మృదు స్వభావి, ఆధ్యాత్మిక వేత్త, ఎన్నో సామాజిక, ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న బుస్సా దశరథం జిల్లా అధ్యక్షులుగా మీ అమూల్యమైన ఓటుతో అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని వారి తనయుడు బుచ్చిబాబు ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. మా నాన్న గతంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నో సేవా, ధార్మిక కార్యక్రమాలు చేపట్టారు. దాదాపు 500 మంది పేద పిల్లలకు ఉచిత దుస్తులు, బుక్స్ పంపిణీ చేశారు, వందల మంది పేద మహిళల అభ్యున్నతి కొరకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు చేసి జీవితం లో స్థిర పడేలా చేశారు , అలాగే వాసవి సేవా సమితి ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద ఆర్య వైశ్యులు, ఇల్లు లేని వారు చనిపోతే వారిని కిరాయి ఉన్న ఇంటికి తీసుకొని రావడానికి ఒప్పుకోకుంటే వారి సౌకర్యం కోసం అందరి దగ్గర ఫండ్ కలెక్ట్ చేసి ఒక స్థలం కొని స్నాన వాటిక నిర్మాణం హల్ మరియు లాకర్ వసతి (అస్థికలు భద్ర పరచడం కొరకు), స్నానం చేయడానికి సౌకర్యాలు ఏర్పాటు కొరకు కృషి చేశారు, అలాగే పేద ఆర్య వైశ్యులు చనిపోతే వారి ఖనన కార్యక్రమం కొరకు ఏర్పాటు చేయడం , భోజన వసతి కలిపించడం వంటివి చేశారు, కరోనా మహమ్మారి ప్రబలించినపుడు ఎంతో మంది పేదలకు ఉచిత వంట సామాను, బియ్యం పంపిణీ చేసి పేద ప్రజల మన్ననలు పొందారు, అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పేద రైతుల పంటలకు ప్రభుత్వం ద్వారా వచ్చే మద్దతు ధర కల్పించడం, అలాగే పార్టీలకు అతీతంగా పని చేసి ఎవరికీ ఏ అవసరం వచ్చినా ఏ మాత్రం లాభాపేక్ష లేకుండా వారికి సహాయం చేయడం, కేదారేశ్వర సేవా సమితి ఏర్పాటు చేసి అధ్యక్షులుగా ఉండి స్వామి వారి సన్నిధిలో వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు లయన్స్ క్లబ్, వాసవి క్లబ్, ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు మా నాన్న సేవలకు గుర్తుగా అవార్డులు, జ్ఞాపికలు, సన్మానాలు చేయడం తెలిసిందే, అది మనకు గర్వ కారణం, ప్రస్తుతం వారు వేములవాడ ఆర్య వైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం ఫుడ్ కమిటీ చైర్మన్ గా ఉంటూ రాజన్న దర్శనంకు వివిధ రాష్ట్రల నుండి విచ్చేసే ఆర్య వైశ్యులు కడుపు నిండా ఇంటి భోజనం చేసేలా కృషి చేసి వారి మన్ననలను పొందారు, సేవా నిరతి, ధార్మిక, ప్రేమ, అభిమానం, ఆప్యాయత,కరుణ, జాలి కలిగి, అందరూ బాగుండాలి అనే స్వచ్ఛమైన ప్రేమ కలిగిన మా నాన్న గారైన బుస్సా దశరథంను ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకొని, అఖండ మెజారిటీ తో గెలిపించి, పని చేసే వారికే పట్టం కట్టాలని వారి నుండి ఇంకా ఎన్నో ఉన్నత సేవలు పొందాలని గౌరవ మహాసభ శాశ్వత సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల



అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందరిని మనస్ఫూర్తిగా నమస్కారం చేస్తూ మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించ గలరని మీ అందరిని కోరుకుంటున్నాను.

# వి.పి.ఎల్.పై ఆదిలోనే అసంతృప్తి

## క్రీడా స్ఫూర్తిని మరిచారంటూ విమర్శలు

**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్టోబర్ 4/అక్షరం న్యూస్:-**




నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమైన వెంక టాపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ లపై ఆదిలోనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు క్రీడా స్ఫూర్తిని మరిచి వారికి నచ్చిన జట్టువైపే నిర్ణయాధి కారాలు తీసుకుంటూ..ప్రత్యర్థి జట్ల ఓటమికి పరోక్షంగా సహకరిస్తున్నారని క్రికెట్ క్రీడాభిమా నులు,ప్రేక్షకులు,నిర్వాహకుల తీరును తప్పు పడుతున్నారు.పద కొండు మంది ఆడవలసిన ఆటలో అంపైర్లతో సహా నచ్చిన జట్టు వైపు పదమూడు మంది ఆడుతున్నారని ప్రచారం జరుగుతుంది.మొదటిరోజులో భాగంగా శుక్ర వారం సాయంత్రం జరిగిన మూడవ లీగ్ మ్యాచ్ లో ఒక జట్టు వైపు నిర్వాహకులు,అంపైర్లు పక్షపాతం వహించి ప్రత్యర్థి జట్టు ఓటమికి బాధ్యులయ్యారని ఆటను తిలకిస్తున్న క్రీడా భిమానులు,ప్రేక్షకులు బహిరంగంగా మాట్లాడు కుంటున్నారు.టాస్ గెలిచి బౌలింగ్ ప్రారంభించిన జట్టుపై ప్రత్యర్థి జట్టు క్రీడాకారులు చెప్పుకోదగ్గ స్కోరు చేశారు.తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన జట్టుకు క్రీడా స్ఫూర్తిని మరిచి ప్రత్యర్థి జట్టు బౌలింగ్ విభాగంలో జట్టు అప్పీలను పరిగణలోకి తీసుకోకుండా అంపైర్లు సైతం..పదేపదే నిర్వాహ కుల నిర్ణయం వైపు మొగ్గుచూపి పరోక్షంగా ఓట మికి పాల్పడ్డారని క్రీడాభిమానులు ఆవేదన చెందుతున్నారు.అంపైర్ల తీరును ప్రేక్షకులు,అభి మానులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఆటలో పాల్గొనే ప్రతి జట్టు సభ్యులు,జట్టు మేనేజ్ మెంట్లు నియమ నిబంధనలు మీర కుండా అంపైర్లు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నిర్వాహకులు నిర్ణయించారు.అయి నప్పటికీ అంపైర్లు నిర్ణయం తీసుకోకుండా నిర్వా హకులపై ఆధారపడటం ప్రేక్షకులను,క్రీడాభిమా నులను,జట్టు అభిమానులను విస్మయానికి గురిచేసింది.ఒక దశలో ప్రత్యర్థి జట్టు ఆడి ఓడటం కంటే ఓడి గెలవడం ఉత్తమమనే నిర్ణయంతో చేతులెత్తేసినట్లుగా మైదానంలో కనిపించింది.ఫీల్డింగ్ విషయంలోను బౌలింగ్ విషయంలోను పేలవమైన ప్రదర్శనను కన పర్చినట్లు అభిమానులు చర్చించుకున్నారు. విపిఎల్ నిర్వహణపై నిర్ణయాధికారాలు ఒకరి చేతిలో లేవన్నట్లు కనిపించింది.ముందు ముందు చాలా మ్యాచ్ లు జరగాల్సి ఉన్నందున ఆదిలోనే ఈ రకమైన విమర్శలు వస్తున్న నేపథ్యంలో విపిఎల్ నిర్వహకులు మ్యాచ్ ల ను ఎలా నిర్వహిస్తారో అని క్రీడాభిమానులు చర్చించు కోవడం విశేషం.

## ఎమ్మెల్యేకు గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సన్మానం

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 04 అక్షరం న్యూస్**




గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘన సన్మానం చేయడం జరిగింది పెద్దపెల్లి గోదావరి బ్రాంచ్ కి తొలిసారిగా వచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు కి బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్ ఘనంగా సన్మానించారు విచ్చేసిన ఎమ్మెల్యే బ్యాంకు సిబ్బంది పోలబోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ కస్టమర్ కి విశ్వాసాన్ని చురగొంటూ మెరుగైన సేవలందిస్తున్న బ్యాంకు సిబ్బందిని అభినందించారు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ డాక్టర్ వెంకటేశ్వరరావు కొమ్ము కరుణాకర్ బ్యాంకు మేనేజర్ కొమ్ము రమేష్ తిరుమల సరిత భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సన్మానం



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 04 అక్షరం న్యూస్**

గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘన సన్మానం చేయడం జరిగింది పెద్దపెల్లి గోదావరి బ్రాంచ్ కి తొలిసారిగా వచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు కి బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్ ఘనంగా సన్మానించారు విచ్చేసిన ఎమ్మెల్యే బ్యాంకు సిబ్బంది పోలబోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ కస్టమర్ కి విశ్వాసాన్ని చురగొంటూ మెరుగైన సేవలందిస్తున్న బ్యాంకు సిబ్బందిని అభినందించారు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ డాక్టర్ వెంకటేశ్వరరావు కొమ్ము కరుణాకర్ బ్యాంకు మేనేజర్ కొమ్ము రమేష్ తిరుమల సరిత భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## బైండోవర్ ఉల్లంఘించిన నలుగురికి జరిమానా

**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 04(అక్షరం న్యూస్):**




బైండోవర్ ఉల్లంఘించిన నలుగురికి రూ.1 లక్ష 20 వేలు జరిమానా విధించినట్లు ఖాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ తండాకు చెందిన భూక్య లక్ష్మి, తేజావత్ మీనా, భూక్య రఘు, భూక్య కనకమ్మ కొన్ని నెలల క్రితం గుడుంబా విక్రయిస్తూ పట్టుబడడంతో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్ 29 న బైండోవర్ ఉల్లంఘించి గుడుంబా అమ్మకాలు మళ్ళీ చేశారు. ఇటీవల మండలంలో చేపట్టిన ఎక్సైజ్ దాడుల్లో నలుగురు నిందితులు పట్టుబడ్డారు. బైండోవర్ ఉల్లంఘించిన నలుగురిని శుక్రవారం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట బైండోవర్ చేసి, ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రమోహన్ మాట్లాడుతూ మండలంలో గుడుంబా అమ్మకాలు చేపట్టే వారు స్వచ్ఛందంగా మానుకోవాలని సూచించారు. ముల్కనూర్ వడ్డెర కాలనీలో గుడుంబా అమ్మకాలు పూర్తిగా నిరోధించామని పేర్కొన్నారు. ఖాజీపేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా అమ్మకాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా గుడుంబా అమ్మకాలు జరిపితే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఇందులో ఎక్సైజ్ ఎస్సై మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేగా అసాధ్యమైన పనులను సుసాధ్యం చేశా

## ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి.. న్యాయవాదులతో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్04 అక్షరం న్యూస్**



ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఎవరూ చేయలేని అభివృద్ధి పనులను చేసి పెద్దపల్లి నియోజకవర్గానికి రాష్ట్రంలో పేరును తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ప్రజలకు అండగా మరిన్ని పనులు చేస్తానని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు ఈసందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ 20యేళ్ళ క్రితం మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న రోజుల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పెద్దపల్లి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసినట్లు తెలిపారు నా హయాములో మంథని బ్రిడ్జీ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న కాలంలోనే పెద్దపల్లి మంథని ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పనులను అప్పటి కేంద్రమంత్రి దత్తాత్రేయతో ప్రారంభించి పూర్తి చేసినట్లు గుజ్జుల గుర్తు చేశారు ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు విద్యుత్ బస్సుల సౌకర్యం కల్పించామన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఆపద సమయాల్లో అండగా ఉండి కాపాడుకున్నట్లు గుజ్జుల పేర్కొన్నారు స్థానికంగానే న్యాయస్థానం ఉండేలా కృషి చేస్తా ఎమ్మెల్సీగా గెలిపిస్తే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అందరికి అందుబాటులో న్యాయస్థానం నిర్మాణం కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తన వంతు కృషి చేస్తానని అన్నారు 2026లో జరిగే ఎమ్మెల్సీ స్థానాల పునర్విభజనలో భాగంగా న్యాయవాదులకు ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని గుజ్జుల హామీ ఇచ్చారు అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ స్థానికంగా అందరికి అందుబాటులో ఉండే నాయకుడిగా గుజ్జులకు పేరుందని ఆయన గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ న్యాయవాదులు సత్యానారాయణరెడ్డి గాగిరెడ్డి మల్లారెడ్డి గౌరిశెట్టి సత్యనారాయణ పుట్ట రవి హనుమాన్ సింగ్ తగరపు రమేష్ బొండ్ల గణేష్ సొన్నాయిటంకం అశోక్ బిజెపి నాయకులు ఠాకూర్ రాంసింగ్ పల్లె సదానందం వెల్లంపల్లి శ్రీనివాస్ పర్శ సమ్మయ్య బెజ్జంకి దిలీప్ కుమార్ పెండ్యాల కుమార్ మొలుగూరి రాజవీరు ఎండి ఫహీం ఆనంద్ బండ కరుణాకర్ కాసనగొట్టు విజయ్ బాలాజిసింగ్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

## -స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్ గడ్, అక్టోబర్04, అక్షరంన్యూస్ :**

దసరా లోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, పెన్షన్ లు అందించనున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనపూర్,చిల్పూర్,జఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన 71 మంది లబ్ధిదారులకు 19లక్షల 54వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలోనే ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోనే కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసీ ల ద్వారా దాదాపు 1000మంది లబ్ధిదారులకు 10కోట్ల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసినట్లు తెలిపారు. దీన్ని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం విషయంలో ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో అర్థం అవుతుందని అన్నారు.దసరా లోపు ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు,పెన్షన్ లు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన మార్గ దర్శకాలు జీవో రూపంలో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 నుండి 5వేలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేసి కమిటీల ద్వారానే నిజమైన లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. కాంట్రాక్టర్లు లేకుండా నేరుగా లబ్ధిదారులకు 3విడతలలో 5లక్షల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. మూసి నది ప్రక్షాళన పై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయని అన్నారు. నిజమైన పేదలు స్వచ్ఛందంగా వెళ్తుంటే వారికీ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లేకపోతే ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టిస్తామని ప్రకటించిందని అన్నారు. కాని కొన్ని పార్టీలు వెళ్లే వారిని అడ్డుకొని రాజకీయలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అన్నారు. కొన్ని రాజకీయం పార్టీలు ఎలాంటి ఎజెండా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పు పట్టడడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరంలో 42 లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణమఫీ జరిగిన దాఖలాలు లెవని అన్నారు. బీజేపీ నాయకులు సిగ్గులేకుండా ధర్నాలు చేస్తున్నారని బీజేపీకి రైతులపై నిజంగా ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా రైతు రుణ మాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ ప్రతీ ఒక్కరి కుటుంబాలాలో సంతోషాలు నింపాలని, శాంతులు నెలకొల్పలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న గుడి పడారి గోడ భూమి పూజ

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04**




(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్న గుడి ఆలయానికి చుట్టూ పడారి గోడ సిడిఎఫ్ నిధులు దాదాపు 5 లక్షలతో నిర్మాణం చేయడం కోసం భూమి పూజ చేసిన మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఆలయం అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే విజయ రమణారావు లక్ష్యం అని అన్నారు ఆలయాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు తోటి సాధ్యమని అదేవిధంగా గూడెం నుండి కొమిర వరకు.తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నారని త్వరలోనే మండలాన్ని జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన మండలంగా అన్ని అంగుళాలతో అభివృద్ధి చేస్తామని ప్రతి గ్రామానికి లింకు రోడ్లు చేసి ప్రతి గ్రామాన్ని మౌలికమైనటువంటి వసతులతో అభివృద్ధి ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో చేస్తామని అభివృద్ధి దాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు వెంటే మనమంతా ఉండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అదేవిధంగా వ్యవసాయ క్షేత్రాల కాడికి వెళ్లే రహదారులను కూడా త్వరలోనే ప్రత్యేక నిధులతో మరమ్మతులు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్ పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్ కంకర కుమారస్వామి కర్ర శ్రీధర్ ఉప్పల ప్రశాంత్ కిషన్ ఇటిక్యాల కుశలయ్య సతీష్ రమేష్ దొబ్బెట మల్లేష్ తిప్పారపు రామ్ చందర్ అభిలాష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

## రిమాండ్ కు తరలించిన వంగర పోలీసులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 04(అక్షరం న్యూస్):**
ఆటోలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. ఎస్సై దివ్య తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ జాతీయ రహదారిపై మంగళపల్లి హనుమాన్ టెంపుల్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్యాసింజర్ ఆటో ను తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద ఉన్న బ్యాగులో సుమారు 14.70 కిలోల గంజాయిని గుర్తించారు. మహ రాష్ట్ర జాల్నా పార్టూర్ కు చెందిన ఆసరామ్ పుల్మాడీ, ఒడిశా రాష్ట్రం సిమిలిగూడ కొరపుట్ కు చెందిన సుజల్ కుల్డిపియా,ఒడిషా రాష్ట్రం చికాపూర్ సునాబెడ కు చెందిన బబ్లూ టాక్రే అనే ముగ్గురు నిందితులు పారిపోతుండగా పట్టుకున్నారు. కూలీ పని చేసి బ్రతికే వీరు కుటుంబ అవసరాలకు డబ్బులు సరిపోకపోవడంతో, సులభంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి రవాణాను ఎంచుకున్నారు. ఒడిశా లో ఫిరోజ్ అనే వ్యక్తి వద్ద ఎండు గంజాయిని తీసుకొని మహరాష్ట్రకు చెందిన అమర్, కృష్ణ కాప్సి లకు చేరవేస్తున్నట్లు నిందితులు చెప్పినట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ .3 లక్షల 68 వేలు ఉంటుందని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై దివ్య తెలిపారు. ఇందులో వంగర పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉన్నారు.

# ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించిన అమిరుద్దీన్ ను ఘనంగా సన్మానం...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, అక్టోబర్, 04( అక్షరం న్యూస్ )**
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదివిన విద్యార్థి నీట్ లో ఆల్ ఇండియా ర్యాంక్ 183076 స్టేట్ ర్యాంక్ 3385 సాధించి వరంగల్ ఫాతిమా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించిన నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన మొహమ్మద్ అమిరుద్దీన్ తండ్రి అపాలు ఖాన్ ను ఘన స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించిన నర్సాపూర్ ముస్లిం మత పెద్దలు మౌలానా మసియొద్దీన్ జమైతులు ఉలేమా జిల్లా అధ్యక్షులు జమతుల్ ఉలేమా కార్యదర్శి ఆఫీస్ కుతుబుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఫ్టి నిసార్ అహ్మద్ మౌలానా అజీముద్దీన్ మొహమ్మద్ అష్రాఫ్ అలి ఆఫీస్ రబ్బాని ఆఫీస్ మునీరుద్దీన్ ముస్లిం మైనారిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంపల్లి లో హైమాక్స్ లైట్లు ప్రారంభం



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 04 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం పోలంపల్లి లో శుక్రవారం హనుమాన్ ఆలయం ముందు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లను బీజేపీ శక్తి కేంద్ర ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ గౌడ్, భూత్ కమిటీ అధ్యక్షులు కాశావేణి రాజు, తాజా మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, పడాల సారయ్య, బుడిగే మహేష్ కనుకం కొమురయ్య, ఖమ్మం లచ్చయ్య, పెద్ది కొమురయ్య, బండారి గట్టయ్య ల చేతుల మీదుగా గ్రామస్తులతో కలసి ప్రారంభించారు.దసరా పండుగ సందర్భంగా తమ గ్రామానికి ఎంపీ సంజయ్ వెలుగులు నింపారని బీజేపీ శక్తి కేంద్ర ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎంపీ సంజయ్ తన నిధుల నుండి దసరా కానుకగా హైమాక్స్ లైట్లు, నిర్మాణం కోసం లక్ష రూపాయలను మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేకంగా తమ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నికలు...

### అధ్యక్షునిగా కొత్త పెద్ద పుల్లయ్య , కార్యదర్శిగా జి. విజయ్ కుమార్ కోశాధికారిగా వి. వెంకటరమణ



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 4 (అక్షరంన్యూస్)**
కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టత్మక మైన టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నిక లకు జి.భాస్కర్ ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా కొత్త పెద్ద పుల్లయ్య , కార్య దర్శిగా జి. విజయ్ కుమార్, కోశాధికారిగా వి. వెంకటరమణ, తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్షులు పొట్టపెంజార రామయ్య, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బజ్జురి వెంకటేశ్వరరావు, జి రామారావు బాలకృష్ణ ,భద్రమ్మ ,చార్లెస్, శ్రీకర్ ,రోజా కరుణకుమారి, పద్మ జయకుమారి విజయలక్ష్మి కల్లూరు యూనిట్ నాయకులు పాల్గొన్నారు.నూతన కమిటీని అభినందించింది టి ఎన్ జి ఓస్ జిల్లా నేతలు ...ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లూరు నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ ఇతర నేతలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ భాద్యులు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమదృష్టికి, రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకు రావాలని సూచించారు...

# సింగరేణి విశ్రాంత కార్మికులు ఆందోళన పడకండి.

**జ్యోతి నగర్ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
దేశంలో ఉన్న బొగ్గు గని విశ్రాంత కార్మికుల కు ప్రతినెల మొదటి తేదీన పెన్షన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జమ అవుతుందని, కానీ ఈ నెల నాలగవ తారీఖు వచ్చినా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జమ కాకపోవడం తో విశ్రాంత కార్మికులు ఆందోళన చెందుతున్నారని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన చాలా మంది విశ్రాంత కార్మికులు మా దృష్టి కి తీసుకురావడం తో వ్యక్తిగతంగా నేను ధన్ బాద్ లోని సీఎంపిఎఫ్ ఎస్ బి.ఐ పెన్షన్ సెల్ అధికారులను పోన్ ద్వారా సంప్రదించగా వారు యూబిఐ కి చెందిన పది వేల మంది పెన్షనర్స్ ల ఫైల్ సాంకేతిక కారణాల వల్ల జమ కాలేదని, అందులో కొంత మందికి జమ కావడం జరిగిందని. మిగతా వారికి ఖాతాలో జమ చేసేందుకు, సాంకేతిక సమస్య అధిగమించేందుకు కృషి చేస్తున్నామని.అతి త్వరలో పెన్షన్ జమ అవుతుందని ఫోన్ లో తెలిపినారని ఆయన అన్నారు. కనుక పెన్షనర్స్ ఆందోళన పడకండని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన నలుగురి వాహనదారుల లైసెన్స్‌లు రద్దు

**-నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఇక సీజ్**
**-పరిమితిని మించి ప్రయాణికులతో వాహనాలు నడపకండి...**
**-మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు...**
**- ట్రాఫిక్ ఎస్ఐ కే.నరేష్..**




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 04/అక్షరం న్యూస్**
అతివేగం ఇతరుల ప్రాణానికి హాని కలిగిస్తుందని కొందరు వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణదారు లకు ప్రాణ సంకటాన్ని కల్పిస్తున్నారని ఇకనుంచి కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామని అతిగా మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనదారులు వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని శుక్రవారం కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ హెచ్చరించారు. కొత్తగూడెంలో పలు ప్రాంతాల్లో రద్దీ ఉన్న ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి ఆదేశాల మేరకు నంబర్ ప్లేట్ లేని వాహనాలను, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, పట్టుకొని పూర్తిస్థాయిలో వాహన పత్రాలను పరిశీలించి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన నలుగురు వాహనదారుల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని కేవలం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కు వాహనదారులు ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగులకు యువతకు ట్రాఫిక్ అనుసరించు విధానాలపై అనేక అవగాహన సదస్సులు ఏర్పటు చేశామని అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా పోలీసులు నిబంధనలను అతిక్రమిస్తూ రోడ్డు ప్రమాదాలలో వారి అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలపై దృష్టి సారించామని ఈ విషయంలో ప్రభుత్వ శాఖల ఉద్యోగులైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణించే వారికి అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని ఈ విషయంలో ప్రయాణకులు తప్పకుండా పోలీస్ సూచనలు పాటించాలని సూచించారు. పాఠశాలలు విడిచే సమయంలో చిన్నారులు రోడ్డు దాటుతూ ఉంటారని ఆ సమయంలో యువత విచ్చలవిడిగా అతివేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా అమలు చేసి లైసెన్సులు రద్దు చేసేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.

# మెయిన్ టైటిల్ తెలంగాణలో "వ్యవసాయ విస్తరణ" అడుగులు ఎటువైపు?..

**గ్రామస్థాయి లో కనిపించని వ్యవసాయ సహాయకులు..**
**ప్రతీ 750 మంది రైతులకు ఒక విస్తరణ అధికారి ఉండాలన్న భారత వ్యవసాయ మండలి.**
**ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 4,000 మందికి ఒక్కరే...సహాయకుల నియామకం కొరకు విస్తరణ అధికారుల నిరసనలు...**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 4 (అక్షరంన్యూస్)**
భారత దేశ వ్యవసాయ పరిశోధన మండలి (%×జూ=%) రికమండేషన్ ప్రకారం భారతదేశంలో వ్యవసాయ విస్తరణ సేవలు సక్రమంగా రైతులకు అందాలి అంటే ప్రతి 750 మంది రైతులకు గాను ఒక విస్తరణ అధికారి ఉండాలి అని సూచించడం జరిగింది. కానీ తెలంగాణలో సగటున 4000 నుండి 6000 మంది రైతులకు ఒక్కరే విస్తరణ అధికారి ఉన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ, పంటల సాగులో రైతులకు ఎప్పటికప్పుడు అవసరమయ్యే సాంకేతిక సలహాలు సూచనలు చేయడానికి గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి. తెలంగాణ లో 10,909 రెవెన్యూ గ్రామాలు, 12,700 పైచిలుకు గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం 2,600 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉన్నారు. వారు సైతం క్లస్టర్ స్థాయిలో 6 నుండి 8 గ్రామాలకు కలిపి ఒక్కరే ఉండడం వల్ల గ్రామ స్థాయిలో నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాల్సిన గ్రామ వ్యవసాయ సహాయకులు లేని లోటు వ్యవసాయ శాఖను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఎత్తి చూపిస్తుంది. మహారాష్ట్రలో సాగులో ఉన్న ఒక కోటి అరవై లక్షల ఎకరాలకు గాను 10,620 మంది గ్రామ వ్యవసాయ సహాయకులు (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు) ఉన్నారు. ఇక్కడ మండల స్థాయిలో ఒక్కో మండలంలో కనిష్టంగా 30 మంది సిబ్బంది ఉండగా గరిష్టంగా 45 మంది వరకు ఒక్కో మండలంలో పనిచేస్తున్నారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో అదే ఒక కోటీ యాభై లక్షల ఎకరాల సాగు భూమికి కేవలం 2,600 మంది విస్తరణ అధికారులే ఉండటాన్ని చూస్తే తెలంగాణ వ్యవసాయ శాఖ లో చేపట్టాల్సిన సంస్కరణల ఆవశ్యకత బలంగా అర్థమవుతుంది.భారత వ్యవసాయ మండలి సూచనలను పాటిస్తూ మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ గ్రామ పంచాయతీకి ఒకరి చొప్పున, అలాగే మేజర్ గ్రామపంచాయతీలు ఐతే ప్రతీ 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించి గ్రామస్థాయి లో వ్యవసాయ శాఖను పటిష్టం చేసుకోవడం జరిగింది. తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కూడా గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించుకున్నారు.మన దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన కూడా సరాసరిన ప్రతీ 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున వ్యవసాయ విస్తరణ అధికారి ఉండగా దేశంలోనే ఐదవ అతిపెద్ద రాష్ట్రమైన తెలంగాణలో దీనికి విరుద్ధంగా ప్రతీ 6,500 నుండి 8,000 ఎకరాలకు ఒక్కరు మాత్రమే వ్యవసాయ విస్తరణ అధికారి పనిచేస్తున్నారు. వారు కూడా ఆరు నుండి ఎనిమిది గ్రామాలకు కలిపి ఒకరి చొప్పున క్లస్టర్ స్థాయిలో నియమించబడ్డారు.సబ్ హెడ్ లైన్: గాడి తప్పుతున్న వ్యవసాయ విస్తరణ...ప్రస్తుతం రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు మధ్య వారధిగా వ్యవసాయ విస్తరణ అధికారులే వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానాలలో శాస్త్రవేత్తలు చేపట్టే నూతన ప్రయోగ ఫలితాలను రైతులకు చేరవేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొనే సమస్యలను శాస్త్రవేత్తలకు చేరవేయడం లో కీలకంగా వ్యవహరించే వ్యవసాయ విస్తరణ అధికారులు గత 7 సంవత్సరాలుగా మొబైల్ ఫోన్లలో డేటా ఎంట్రీ పనులతో తలమునకలై పనిచేస్తున్నారు... గతంలో వ్యవసాయ శాఖ పొలంబడి, రైతు చైతన్య యాత్రలు, సీడ్ విలేజ్ ప్రోగ్రాం, పంట ప్రయోగాలు, డెమోలు, పంట క్షేత్ర ప్రదర్శనలు, క్షేత్ర దినోత్సవాలు మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తూ వ్యవసాయ శాస్త్రవేత్తల యొక్క సలహాలు సూచనలను గ్రామ స్థాయిల్లో సభలు సమావేశాలు నిర్వహించడం ద్వారా రైతాంగానికి ఎప్పటికప్పుడు పరిచేవారు. కానీ గత ఏడు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారుల ప్రధాన బాధ్యతలు శాస్త్రీయ సలహాలు సూచనలు ఇవ్వడం నుండి మొబైల్ ఫోన్లో యాప్ లలో డేటా ఎంట్రీలు చేయడం వైపుకి మళ్ళింది. రైతుల నుండి ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా, పట్టా పాసు బుక్కు జిరాక్సులు సేకరించడం, అనంతరం వాటిని మొబైల్ ఫోన్లో డేటా ఎంట్రీ చేయడం వంటి పనులకే వీరి విలువైన సమయంలో సింహ భాగం ఖర్చు అయిపోతుంది. దేశంలోని మిగతా అన్ని ప్రధాన రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగా నాలుగున్నర కోట్ల జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా గ్రామస్థాయిలో ప్రతి వెయ్యి మంది రైతులకు ఒక గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించి గ్రామస్థాయి నుండి వ్యవసాయ శాఖను బలోపేతం చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాగే రైతులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్య అనుసంధాన కర్తగా ఉంటూ, గ్రామస్థాయిలో వివిధ వ్యవసాయ పథకాలకు సంబంధించి రైతుల నుండి పేపర్లను సేకరించడం, వ్యవసాయ అధికారులు తెలిపే సమాచారాన్ని రైతులకు తెలియజేయడం, గ్రామాలలో జరుగుతున్న విషయాలను, పంటల సాగు తీరును గ్రామాల వారీగా అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయడం వంటి నాన్ టెక్నికల్ పనులను గ్రామ వ్యవసాయ సహాయకులకు బదిలీ చేయడం వల్ల వ్యవసాయ వృత్తి విద్య కోర్సును చదువుకున్న వ్యవసాయ విస్తరణ అధికారుల సేవలను అధిక పంటల దిగుబడి సాధించే దిశగా వాడుకోవడం వల్ల తెలంగాణ వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో నడుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

# సింగరేణి ప్రాంతంలో విప్లవ బీజాలు నాటిన గొప్ప మానవత వాది కామ్రేడ్ అర్జున్ రావు

**సంస్మరణ సభ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**





**జ్యోతి నగర్ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖనిలో కామ్రేడ్ అర్జున్ రావన్న సంస్కరణ సభ శుక్రవారం సాయి లీల హెూటల్ లో జరిగింది.ముందుగా అర్జున్ రావు అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లిమాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ గారులి. మాట్లాడుతూ గోదావరిఖని విప్లవాల గడ్డ అయినా సింగరేణి కార్మిక ఉద్యమ తొలి తరం నాయకుడు కామ్రేడ్ అర్జున్ రావు ఇటీవల అమరులైనారు. 1975-2002.మధ్యకాలంలో ఐ ఎఫ్ టి యు నాయకులు, గా బాధ్యులుగా ఈ ప్రాంతంలో విప్లవ బీజాలు నాటిన గొప్ప మానవత వాది అని అన్నారు. ఆయన పని చేస్తున్న కాలంలో ఎంతోమందిని చైతన్యపరిచి కార్యకర్తలుగా తయారు చేశాడన్నారు. ఎంత నిర్బంధం వచ్చిన మొక్కవోని ధైర్యంతో నిరంతరం విప్లవమే లక్ష్యంగా ముందుకు సాగాడని అన్నారు.ఆయన యొక్క చహచారులు ఎక్కడెక్కడో ఉన్నప్పటికీ వారంతా అమరులైన అర్జున్ రావుకు నివాళులర్పించడానికి ఇంత తమంది రావడం ఆయన యొక్క మంచితనం ఆయన చేసిన కృషి మనందరిని రప్పించిందన్నారు.ఆనాటి ఉద్యమంతో ప్రత్యేక సంబంధాలు ఉండి నాయకత్వంతో పరిచయాలు ఉండి పనిచేసిన వారు తమ మదిలో నింపుకున్న ఆనాటి నాయకులను జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగిందన్నారు.అందరితో గత జ్ఞాపకాలను పంచుకునే అవకాశం వారి సహచరులు కల్పించారని అన్నారు.అనేకమంది ఆనాడు యువకులుగా ఉండి విప్లవోద్యమంలో పనిచేసిన వాళ్లంతా ఈనాడు సాదాసీదా సాధారణ జీవితం గడుపుతున్నారనీ అయినప్పటికీ విప్లవోద్యమాన్ని కాంక్షిస్తూ అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారన్నారు.ఈ నాటికి ఉద్యమ అభిమానులుగా ఉన్నారనీ అర్జున్ రావన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ సంస్మరణ సభ కు ఏ ఎస్ పి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాజీ శాసనసభ్యులు, కోరుకంటీ చందర్,పి విట్టల్ రెడ్డి, బొజ్జ బిక్షమయ్య ,మల్లె పెల్లి లక్ష్మయ్య, మంథని లక్ష్మయ్య, బోనగిరి నర్సింగ్, బంగారు పాండు, కింగర్ల మల్లయ్య, కనకం శ్యాంసన్, ఐ కృష్ణ ,కే రాజన్న ,పులి మోహన్, మాదాసు రామ్మూర్తి, మేకల మల్లేశం అడ్వకేట్, పెద్దంపేట్ శంకర్, శంకర్ లింగం, జీ సత్యనారాయణ రెడ్డి, ఈ నరేష్, బి అశోక్, కే సునీల్, ఎస్ మల్లేష్, రాజేందర్.తదితరులు పాల్గొన్నారు.ఈ సభ లో అరుణోదయ కళాకారులు బతుకుల రాజన్న, పల్లె లింగన్న, కాసర్ల మల్లేష్ ల పాటలు సభను ఉత్తేజపరిచాయి.

# అనారోగ్యం తో వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని చింతగూడెం గ్రామానికి చెందిన ఇర్ప నర్సయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు హాస్పిటల్ వరంగల్ లో తుది శ్వాస విడిచారు వారు మరణించిన వార్త తెలియగానే కులస్తులు తీవ్ర దిగ్భ్రాంతిలోనయ్యారు వారు స్వర్గలోకంలో వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఇర్ప శ్రీ నివాస్ కు వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ ఇర్ప నర్సయ్య కు సంతాపం తెలిపి వారికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ... జోహార్ నర్సయ్య ఈకార్యక్రమంలో కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 04 అక్షరం న్యూస్**

గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలను శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని గౌరీ దేవికి బతుకమ్మకు పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పువ్వులను దైవంగా భావించి గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని ఈ పండగ ద్వారా ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండగ అని అన్నారు విద్యార్థినిలు పాటలు నేర్చుకుని భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాల్లు విద్యార్థుల నృత్యాలు ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందం అధ్యాపకులు పాల్గొన్నారు.

## పొరపాట్లు లేకుండా సజావుగా కుటుంబ వివరాలు సేకరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -04 అక్షరం న్యూస్**

జిల్లాలో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి పొరపాట్లు లేకుండా కుటుంబ వివరాలను సజావుగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణం 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. గుప్తా హాస్పిటల్ రోడ్, సంతోషిమాత దేవాలయం ఎదురుగా 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని, 24వ వార్డులో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పనులు అక్టోబర్ 8 లోపు పూర్తి చేయాలని, వార్డులో ఉన్న కుటుంబాల సంఖ్య ఆధారంగా ప్రతిరోజు ఎన్ని కుటుంబాలను కవర్ చేయాలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని బృందాలు పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోకుల్ ప్లాట్స్ లో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సేవలు కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి అక్టోబర్ 3 అక్షరం ప్రతినిధి**



మాదాపూర్ డివిజన్, గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీలో గల డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో, దాతలు సహాయసహకారంతో, ప్రభుత్వం పాఠశాల పేద విద్యార్థులు కొరకు కొనుగోలు చేసిన నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ పేద పిల్లలు కోసం ఎంతో సేవా చేస్తూ ఉందని అన్నారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలు సీహెచ్ అరుణ గత కొన్ని సంవత్సరాలనుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, సామాజిక స్పృహతో, బాధ్యతతో ఎనలేని కృషి చేస్తూ ఉన్నారని కొనియాడారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలైన సీహెచ్ అరుణ నిర్మాణం దశలో ఉన్న భవనాలు దగ్గర ఉన్న చదువుకొని పేద పిల్లలు, పూరి గుడిసెలలో చదువుకోలేని పేద పిల్లలను గుర్చి తెలుసుకొని, వారి తల్లిదండ్రులను ఒప్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, తన సొంత భవనంలో ఉదయం పూట వారికీ అల్పాహారం పెట్టించటం, మధ్యాహ్నం వారికీ భోజనం పెట్టించటం, సొంతంగా ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసి, పాఠశాలలకు పంపించటం, తిరిగి వారికీ సాయంత్రం పూట తన సొంత భవనంలో ఆసక్తి ఉన్న చదువుకున్న, చదువుకుంటున్న గ్రాడ్యుయేట్స్ విద్యార్థులచే, సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ లను వాలంటీర్స్ గా తీసుకోని పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పించటం లాంటి మహోన్నత సేవా చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అరుణ కుటుంబంలో ఉన్నత విద్యను అభ్యసించిన పెద్ద కొడుకు, కోడలు ఉన్నతమైన కార్పొరేట్ హాస్పిటల్ లో డాక్టర్స్ గా విధులు నిర్వహిస్తుండగా, రెండవ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మంచి ఉద్యోగం చేస్తూ ఉన్నారని, అటువంటి ఉన్నత చదువులు చదివిన కుటుంబం ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చెయ్యటం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. నేడు ఉన్న ప్రయివేట్ స్కూళ్ల విద్యార్థులకు సమానంగా, ధీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దటం చాలా గొప్ప విషయంమని హమీద్ పటేల్ అన్నారు. ఈ సందర్బంగా డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీకు చెందిన పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్, ముమ్మలనేని రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, లయన్స్ క్లబ్ సురేష్, లయన్స్ దేవేందర్ రెడ్డి, ఉదయ్, డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సభ్యులు, గోకుల్ ప్లాట్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## త్వరలో 'ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకం..

**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య పర్యవేక్షణలతో ఖమ్మం జిల్లాలోని ప్రముఖుల వ్యాసాలతో త్వరలో ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక సంకలనాన్ని తీసుకరానున్నట్లు కోర్ కమిటీ కన్వీనర్, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కోర్ కమిటీ ఏర్పడినట్లు తెలిపారు. కన్వీనర్గా వురిమళ్ల సునంద, సభ్యులుగా సయ్యద్ షఫీ, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, పర్యాటక ప్రదేశాలు, పురాతన దేవాలయాలు, సాగు, తాగునీటి వనరులు, వ్యవసాయం-అనుబంధ పరిశ్రమలు, అడవులు, పారిశ్రామీకరణ, విద్యా, వైద్య రంగం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లా పాత్ర, జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయకుల పాత్ర, మహిళాభ్యుదయం, సాహిత్యాభివృద్ధి తదితర అంశాలపై ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రముఖులతో వర్క్షాప్ నిర్వహించనున్నట్లు సునంద తెలిపారు.

# ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ కు ఆడిట్ ఫాం నమోదు చేయాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అధికంగా సి సెక్షన్ చేస్తున్న ఆసుపత్రుల తనిఖీ**

**సి సెక్షన్ ప్రసవాలను 60 శాతానికి తగ్గించాలి**

**సి సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -04 అక్షరం న్యూస్**

జిల్లాలో జరిగే ప్రతి సి- సెక్షన్ ప్రసవానికి సంబంధించి ఆడిట్ ఫాం నమోదు చేయాలని, సి- సెక్షన్ ఆపరేషన్ నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సి- సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో 90 శాతం సి- సెక్షన్ ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిని 60 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో 70 శాతం కంటే తక్కువ సి-సెక్షన్ ప్రసవాలు జరుగుతుండగా, మరికొన్ని ఆస్పత్రులలో 100 శాతం అవుతున్నాయని, సి- సెక్షన్ ఆపరేషన్ రేట్లు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ సంబంధించి కేసు వివరాలను ఆడిట్ ఫామ్ నింపాలని అన్నారు. అధికంగా సి- సెక్షన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేసి సి- సెక్షన్ ఆపరేషన్ ఆడిట్ చేస్తాయని అన్నారు. సి- సెక్షన్ ద్వారా ప్రసవాలు చేసే సమయంలో తగిన ప్రోటోకాల్ పాటించాలని, ప్రోటోకాల్ ప్రకారం ఫోటోగ్రఫీ ఇతర స్టెప్స్ ను రికార్డ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అనవసరపు సి- సెక్షన్ ఆపరేషన్ జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవం జరిగేందుకు పాటించాల్సిన పద్ధతుల పై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అంతకుముందు అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేమియా నివారణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు , ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసి పోరాడుదాం..రండి..!

**పత్రికలను చిన్నచూపు చూస్తు అందని ద్రాక్ష వలె చూస్తున్న ప్రభుత్వం..!**

**వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి.**

**డి.రవిప్రసాద్ దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు**

**హైదరాబాద్ అక్టోబర్ 3 అక్షరం ప్రతినిధి**



భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులపై , దళిత జర్నలిస్టులపై మహనీయుల విగ్రహాలపై ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కడం లేదు. అందుకు దీనిని తీవ్రంగా డియుడబ్ల్యూజే తరపున ఖండిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులు ముందుచూపు లేని కారణంగా గతంలో ప్రభుత్వ రాయితీలు లబ్ధి పొందిన జర్నలిస్టులకే మళ్లీ లబ్ధి చేకూర్చటం జరిగింది. జర్నలిస్టులమంటే కార్మికులమనే భావన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రహించాలి. ఇళ్ల స్థలాలు , డబుల్ బెడ్ రూములు, యాడ్సులు , అక్రిడేషన్ కార్డులు ఇతర ప్రయోజనాలు కొన్ని పత్రికలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చి మిగతా పత్రికలను చిన్నచూపు చూస్తు అందని ద్రాక్ష వలె , ప్రభుత్వ ఫలాలను అందిన వాళ్లకే అందిస్తూ అదిగో పులి, ఇదిగో తోక అనే చందంగా ఉంది ఈ ప్రభుత్వాల పనితీరు. జర్నలిస్టులను మభ్యపెట్టడం ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తగదని , ప్రజల తరపున ప్రభుత్వాలను పడగొట్టాలన్న, నిర్మించాలన్న జర్నలిస్టుల పాత్ర కీలకమని, ఒక్క వార్త వెయ్యి మెదళ్లను కదలిస్తుందని ఆయన అన్నారు. నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను , గుర్తింపు కలిగిన ఏ పత్రిక కైనా వెంటనే ప్రభుత్వం పరిశీలించి, పరిష్కార మార్గం చూపాలని వార్త రాస్తున్న ప్రతి జర్నలిస్ట్ కు న్యాయం చేయాలనీ ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ సూత్రాలను అనుసరిస్తూ యూనియన్లకు సంబంధం లేకుండా జర్నలిస్టుల స్వప్రయోజనాలను పక్కన పెట్టి, మన హక్కులను, వాటాలను సాధించేవరకు అందరినీ కలుపుకొని అలుపెరుగని న్యాయపోరాటాలు చేయాలని విలేకరుల సమావేశంలో దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.రవిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి జె.పర్వతాలు, నాయకులు ఆర్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు :



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 4 అక్షరం న్యూస్**

పెద్దపల్లి లోని మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినిలు ,ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.కళాశాల డైరక్టర్ అడవల్లి నవత బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి సాంప్రదాయబద్ధంగా ఆడుతూ చక్కని పాటలతో బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన మన బతుకమ్మ పండుగ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ అని బతుకమ్మ విశిష్టతను వివరించారు . తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పువ్వులను దైవంగా భావించే గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని ఈ పండగ ద్వారా ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండుగ అని, విద్యార్థినిలు పాటలు నేర్చుకుని భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, పవన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 04 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం పరామర్శించారు. ఇందులో రామయ్య పల్లి లో రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆ రెల్లి దేవక్క మామ కాంగ్రెస్ నాయకుడు కొమురయ్య తండ్రి ఆరెల్లి వెంకటి ఇటీవలే మృతి చెందగా కొమురయ్య ఇంటికి వెళ్లి వెంకటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రామగిరి మండలం లగ్నాపూర్ గ్రామం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకరయ్య మృతిచెందగా శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్న మరియు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం కలవే నా శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. 2 %ాఞ్ఖుఎష్ట్రఎవత్ం

## మంజీర రోడ్డు కు మహర్దశ.



**పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ**

**శేరిలింగంపల్లి అక్టోబర్ 3 అక్షరం ప్రతినిధి**

హఫీజ్పేట్ డివిజన్ ప్రత్యేక చొరవతో రూ. 40 కోట్ల తో మంజీర మంచి నీటి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది. 4 కోట్ల 31లక్షల 50 వేల రూపాయల తో నూతనంగా సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హఫీజ్పేట్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శనివారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రూ 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. హఫీజ్పేట్ ఫ్లై ఓవర్ నుండి విజేత సూపర్ మార్కెట్ వరకు మంజీర రోడ్డు లో రూ.197.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు,విజేత సూపర్ మార్కెట్( వైశాలి నగర్) ఎదురుగా ఉన్న మంజీర రోడ్డు నుండి మై హోమ్ జెవెల్ వెనుక గేట్ వరకు రూ.195.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్టీసీ కాలనీ నుండి జాతీయ రహదారి వరకు మురళీధర్ సొసైటీ రోడ్డు రూ.39.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. కావున హఫీజ్పేట్ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి సంక్షేమాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవాలి

**. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రివ్యూ**



**జ్యోతి నగర్ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పరిసర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ నిర్లక్ష్యం కారణంగా జల,వాయు,శబ్ద కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తమ పరిధిలోకి వచ్చే డివిజన్లు ,గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు నిర్వహణ , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు. నగరంలో అస్తవ్యస్త%శీ%గా వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని ఆదేశించారు.ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.వీధి వ్యాపారులను గుర్తించి వారి వ్యాపారం సజావుగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అదేశి%శీ%చారు. పచ్చదనం పెంపొందించి , ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు చేసి, ఐలాండ్ లు ఏర్పాటు చేసి నగర సుందరీకరణ పనులు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నగరంలో రాముని గుండాలు, జనగామ శివాలయం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు , ఎల్లంపల్లి, సుందిళ్ల రిజర్వాయర్లు, ఉపరితల,భూగర్భ బొగ్గు గనులు,గోదావరినది ఉన్నందున అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఒక బృహత్ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరించి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.నగరంలో టి యు ఎఫ్ ఐ డి సి , డి ఎం ఎఫ్ టి , ఎస్ డి ఎఫ్ తదితర పథకాలతో చేపట్టిన పనుల పురోగతి సమీక్షించారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్, కమీషనర్ (ఎఫ్ ఎ సి) అరుణ శ్రీ, ఆర్ ఎఫ్ సి ఎల్ జనరల్ మేనేజర్ ప్రదీప్ వర్మ, సింగరేణి ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్, నగర పాలక సంస్థ ఎస్ ఈ శివానంద్, సెక్రెటరీ రాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ ,ముస్తఫా, నాయకులు పాత పెల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగభూపాలెం చెరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం :

**-చెరువు సుందరీకరణ, అభివృద్ధికి రూ.8.50కోట్లు మంజూరు..**
**-ప్రతి ఎకరానికి పంట నీరు అందిస్తాం**
**- సీతారామ ప్రాజెక్టు నీళ్లు నియోజకవర్గ రైతులకు అందించాల్సిందే**
**- చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో కూనంనేని...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సుజాతనగర్/అక్టోబర్ 04/అక్షరం న్యూస్ :**
సింగభూపాలెం చెరువు అభివృద్ధికి, సుందరీకరణ కోసం 8.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రభుత్వం నుండి వంద శాతం ఉచితంగా ఒక లక్ష చేప పిల్లలను వారి చేతుల మీదగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ సింగభూపాలెం చెరువు కాకతీయుల నాటి పురాతనమైన చేరువని, ఈ చెరువు ఆధారంగా వేలందిమంది రైతులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. సీతారామసాగర్ నీటి ద్వారా ఈ ప్రాంతంలో 2000 ఎకరాలకు నియోజవర్గం మొత్తం 25 వేల ఎకరాల సాగునీరు అదనంగా అందించడం కోసం కృషి జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో భద్రాద్రి జిల్లాలను, కొత్తగూడెం నియోజకవర్గాన్ని వదిలి సీతారామప్రాజెక్టు నీళ్లు ఇతర ప్రాంతాలకు వెళ్లనీయమన్నారు. రైతులకు నీటి వసతి చాలా ప్రధానమైనదని రెండు పంటలకు నీరు అందించడం కోసం ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రులతో మాట్లాడి నియోజవర్గం మొత్తం నీటి సమస్యలు లేకుండా చెరువులు కాలువల అభివృద్ధి కోసం నిధులు మంజూరుకు కృషి చేస్తున్నామని కాలువలు అభివృద్ధి కోసం సుమారు వంద కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్ నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గ్రామపంచాయతీలను కార్పొరేషన్లో విలీనం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియవల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరగదని, మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, పిఎసిఎస్ చైర్మన్ మండే హనుమంతరావు, మత్స్యశాఖ అధికారి డిడి ఖదీర్ అహ్మద్, మత్స్య శాఖ జిల్లా అధికారి ఇంతియాజ్, జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, డి ఈ భాస్కర్, డిప్యూటీ తాసిల్దార్ కూచిపూడి నాగరాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏవో నర్మదా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నిలోఫర్, ఏ ఈ కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సభ్యులు భూక్య దస్రు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, స్థానిక నాయకులు తాళ్లూరు పాపారావు ధర్మారావు, తాళ్ల వెంకటేశ్వర్లు, వీర్ల దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, మేకల వెంకటేష్, దండు సురేష్, దండి నరసింహారావు, వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నీటిలో కొట్టుకపోయి నాలుగు పాడి గేదెలు మృతి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబరు 4:**
ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి యదాద్రి భువనగిరి జిల్లా అలేరుకు వెళ్లే కాలువలోకి సం బంధిత అధికారులు ఆకస్మాత్తుగా నీరు వదలడంతో కాలువ పక్కన గడ్డి మేస్తున్న మండలంలోని జాఫరగూడెం గ్రామానికి చెందిన కావటి మహేందర్కు చెందిన ఆరు పాడి గేదెలు నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక కొట్టుకపోగా, అందులో నాలుగు పాడి గేదెలు మృతి చెందాయి. రెండు పాడి గేదెలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. మృతి చెందిన నాలుగు పాడి గేదెల విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని భాదిత రైతు కావటి మహేందర్ రోదిస్తు తెలిపాడు. రిజర్వాయర్ నీటిని కాలువలోకి ఆకస్మాత్తుగా వదలడంతో నీటిలో కొట్టుకపోయి నాలుగు పాడి గేదెలు మృతి చెందిన భాదిత రైతు కుటు%శీ%బానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అదుకోవాలని జాఫరగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.

## చింతల మల్లయ్య కి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ పరీకపల్లి శ్రీను



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 4 (అక్షరంన్యూస్)**
పెద్ద మునగాల గ్రామానికీ చెందిన టీడీపీ సీనియర్ నాయకులు చింతల మల్లయ్య 66 సం. గుండె పోటు తో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరీకపల్లి శ్రీను నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సర్పంచ్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించి కుడి భుజం లా ఉండేవాడని సలహాలు సూచనలు ఇచేవాడని గ్రామం ఒక పెద్ద దిక్కు నీ కోల్పోయామని తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగాల వెంకటేశ్వర్లు మరికంటి ఎల్లయ్య సోల శ్రీను దాసరి వీరబాబు కంచు బీరయ్య బేరం బాలరాజు తలారి చందు తదితరులు ఉన్నారు.

## ఎన్ ఎస్ పి ఈఈ తో రైతు సంఘం నేతల భేటీ ..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 4 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలో చివరి ఆయకట్టు భూములకు ఎన్ ఎస్ పి నీళ్లు అందటం లేదు ఈ విషయంపై కల్లూరు ఎన్ ఎస్ పి ఈ ఈ ని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ మండలంలోని కేశవపురం గ్రామ రైతులతో కలిసి వారి ఆఫీసులో సమస్యలను వివరించటం జరిగింది వెంటనే స్పందించిన ఈ ఈ నీళ్లను చివరి భూముల వరకు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు స్థానిక అధికారులను కాలువ వద్దకు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉందని అందుకు నీళ్లు సరిగా ఇవ్వలేక పోతున్నామని కాల్వలు చెత్తతో నిండిపోయాయని ఎక్కువ నీళ్లు వదిలితే కాలువలకు ప్రమాదం అని అధికారుల వెంట రైతులు సహకరిస్తే చివరి ఆయకట్టు భూములకు మీరు అందించటానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పక్కన పెట్టిందని రైతుల పంటకు కావలసిన నీళ్లను అందించే శాఖలో ఖాళీలను భర్తీ చేయకుండా రైతులకు న్యాయం ఎలా చేస్తుందని ప్రశ్నించారు ఈ ప్రభుత్వం కూడా రైతులను మోసగించే మాయ మాటలతో మోసగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య పులి కృష్ణయ్య అనుమల కృష్ణయ్య చావా సతీష్ ఖమ్మం పాటి సురేష్ వనిగండ్ల సూరిబాబు మానుకొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ కుటుంబ భవిష్యత్తు ను రోడ్డు పాలు చేస్తుంది

**అతి వేగం ప్రమాదానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

**జ్యోతి నగర్ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**






రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు, జనరల్ డ్యూటీ, బీడీ టీమ్, పిఎస్ఓ విధులు నిర్వహిస్తున్న 200 మంది సిబ్బందికి శుక్రవారం బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డ్రైవర్స్ కి శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కి రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ .,(ఐజి) గార ముఖ్య అతిథిగా వచ్చి డ్రైవర్స్ కి పలు సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలపడం జరిగింది. మరియు డ్రైవర్స్ కి ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....ఆరోగ్యం పై వ్యక్తిగత శ్రద వహించాలి వాకింగ్, యోగ వంటివి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, పిల్లలను బాగా చదివించాలని చాలా మంది పోలీస్ అధికారుల, సిబ్బంది పిల్లలు ఉన్నత స్థాయిలో అధికారులాగా ఉన్నారు మీ పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండేలా దిశనిర్దేశం చేయాలన్నారు.??డ్రైవర్ లు విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనవసరంగా సమయం వృధా చేసుకొని వాహనం నడుపు సమయం లో ఇబ్బందిగా వాహనం నడపకూడదు.??డ్రైవర్స్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ చూడాలన్నారు.?? ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంది అన్నారు. కాబట్టి ఒక చిన్న నిర్లక్ష్యపు కారణం వలన ప్రమాదం సంభవించి వారి కుటుంబ భవిష్యత్తు రోడ్డు పాలవడం జరుగుతుందన్నారు.??వాహనంలో కూర్చొని ప్రయాణించునపుడు అలర్టుగా వుండి, పరిసరములు నిశితముగా గమనిస్తూ ముందుకు వెళ్ళవలెను.??ఏలాంటి ఆనందమైన విషయం ఐనా, సంతోకరమైన విషయం ఐనా, బాధ కరమైన లేదా ఎలాంటి సమస్య ఉన్న వాహనం ఎక్కేవరకే ఉంచాలి. ఒక్కసారి డ్రైవింగ్ సీట్ లో కూర్చున్నాక పూర్తి స్థాయిలో దృష్టి డ్రైవింగ్ పైనే ఉండాలి లేకపోతే ఏదో ఆలోచనలో ఉండి వాహనం ప్రమాదానికి గురై అవకాశం ఎక్కువ??వాహనం నడిపేసమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడటం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించటం చేయరాదు. వాహనం ని ఇష్టనుసారంగా ఆపి, నిర్లక్ష్యంగా కూర్చొని పరిస్థితులు, పరిసరాలు గమనించకుండా,సెల్ ఫోన్ చూడటం లో కాని, పేపర్ చదవడం లో గాని నిమగ్నం కాకూడదు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి అదే విధంగా అధికారులకు కూడా తప్పనిసరిగా పెట్టుకునే విధంగా చెప్పాలి.అందరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలి.ట్రాఫిక్ రూల్స్ పాటించకుండ పోలీస్ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు .ఏదైనా ఆరోగ్య,కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియ చేయాలి మీ స్థానంలో వేరొక డ్రైవర్ ని పంపడం జరుగుతుంది. చెప్పకుండా డ్రైవింగ్ కష్టపడుతూ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు , బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, ఆర్ఐ ఎం.టి.ఓ సంపత్,ఆర్ఐ వామన మూర్తి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల్లో 50 శాతం కోత విధించి కార్మికులను మోసం చేసింది రేవంత్ సర్కార్




**సింగరేణి నికర లాభాల్లో 33 శాతం వాటా చెల్లించాలని ది 6 వతేదిన గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ టి.బి.జి.కె.ఎస్ నిరసన దీక్ష**

**రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
దేశానికి వెలుగులు నింపుతుంది సింగరేణి గని కార్మికులు... సింగరేణి నికర లాభాల్లో 33 శాతం చెల్లించకుండా మోసం చేస్తూ కార్మికుల జీవితాలను చీకటిమయంగా మార్చేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నాలు చెస్తుందని రామగుండం మాజీ శాసనసభ్యులు రామగుండం బిఆర్ఎస్ ఇంచార్జ్ పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు, టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ...సింగరేణి కార్మికులకు 33 శాతం బోనస్ ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మోసపూరిత మాటలు చెప్పిందని మండిపడ్డారు.సింగరేణి కార్మికుల కష్టాన్ని బొగ్గుపాలు చేసిన రేవంత్ సర్కార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులను నమ్మించి నట్టేట ముంచిందిని, సింగరేణి లాభాలను భారీ మొత్తంలో (33%) కార్మికులకు పంచుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్.. ఈ సంవత్సరం లాభాలు పెరిగినప్పటికీ కార్మికులకు మాత్రం అందించింది మాత్రం కొంతేనన్నారు. గత 15 ఏళ్లలో ఈసారే అత్యంత తక్కువ మొత్తంలో (కేవలం 16.9%) లాభాలు కార్మికులకు అందాయని ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకునిరాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం అలాగే 2022-23లో రూ.2,222 కోట్ల లాభాలు వస్తే కార్మికులకు ఏకంగా 32 శాతం ప్రకటించారని తెలిపారు.నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బటాలో పట్టించి కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను అందించింది కెసిఆర్ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరినీ మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ సర్కారు సింగరేణి కార్మికుల చెమట కష్టాన్ని దోచుకుందనని మండిపడ్డారు. 2023-24 సంవత్సరానికి సింగరేణి సంస్థకు 24,701 కోట్ల నికర లాభం వస్తే అం దులో కేవలం ?796 కోట్లు కార్మికులకు ఇచ్చి 33 శాతం ఇచ్చామని అబద్దాలు చెబుతోందని విమర్శించారు. సింగరేణి సంస్థ 2022-23 వార్షిక సంవత్సరంలో 72,222 కోట్లు లాభాలు ఆర్జిం చిందని చెప్పారు. అదే 2023-24 వార్షిక సంవత్స రానికి 74,701 కోట్లు నికర లాభం వచ్చినట్లు ప్రభు త్వం పేర్కొన్నదని, అందులో కార్మికులకు 33శాతం వాటా అంటే ?1,550 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంద న్నారు. కానీ కేవలం 796 కోట్లు మాత్రమే ఇవ్వడం ఎమిటని ప్రశ్నించారు. ప్రతి కార్మి కుడికి లాభాల్లో వాటా కింద ?4లక్షలు రావాల్సి ఉం దని, కానీ ప్రభుత్వం చేసిన మోసానికి ఒక్కొక్కరికి ?2ల క్షలు లాభాలు తగ్గించబడ్డాయనిఆరోపించారు. గత 15 ఏళ్లలో ఈసారే అత్యంత తక్కువ మొత్తంలో (కేవలం 16.9%) లాభాలు కార్మికులకు అందాయని తెలిపారు. సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత తొలి సిఎం కేసీఆర్‌గారన్నారు.సింగరేణి లో జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు తిరిగి అమలు చేసి సింగరేణి వారసులు ఉద్యోగాలు కల్పించింది కేసీఆర్ అన్నారు. 2023-2024వచ్చిన లాభాలు - రూ. 4,701 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా రూ. 796 కోట్లని వాటా 16.90 శాతం , 2022-23 వచ్చిన లాభాలు - రూ. 2,222 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 700 కోట్లు వాటా 32 శాతం 2021-2022వచ్చిన లాభాలు 1227 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 368 కోట్ల వాటా 30 శాతం 2020-21 వచ్చిన లాభాలు 272.64 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 79.07 కోట్లు వాటా 29శాతం 2019-20 వచ్చిన లాభాలు - రూ. 993 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా278 కోట్ల వాటా 28 శాతం, 2018-19 వచ్చిన లాభాలు 1765 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 494 కోట్ల వాటా 28 శాతం, 2017-18 వచ్చిన లాభాలు - రూ. 1212 కోట్లు కార్మికులకు పంచిన వాటా 327 కోట్లు కాగా వాటా 27 శాతం2016-17వచ్చిన లాభాలు - రూ. 395 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 99 కోట్లు వాటా శాతం 25 %2015-16 వచ్చిన లాభాలు - రూ. 1066 కోట్లు కార్మికులకు పంచిన వాటా 245 కోట్లు వాటా 23 శాతం 2014-15 వచ్చిన లాభాలు - రూ. 490 కోట్ల ని కార్మికులకు పంచిన వాటా 103 కోట్లువాటా 21 శాతం మని పెర్కొన్నారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది చేదు కబురని, సింగరేణి సంస్థ లాభాల వాటాలో 50 శాతం కోత విధించడాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర చాలా కీలకమని సింగరేణి కార్మికుల సకల జనుల సమ్మే కారణం తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మకం అన్నారు.సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పని చేస్తుందన్నారు. 2023-24లో వచ్చిన సింగరేణి సంస్థ లాభాలు రూ.4,701 కోట్లల్లో కార్మికులకు 33 శాతం బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 వ తేది అదివారం రోజునా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ టి.బి.జి.కె.ఎస్ నిరసన దీక్ష చేపడుతున్నమని తెలిపారు. ఈ దీక్షలో సింగరేణి కార్మికులు సకల జనులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ గాధం విజయ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు పర్లపల్లి రవి నునె కొంరయ్య అచ్చే వేణు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ కుడుదుల శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ గంపుల లక్ష్మి కోడి రామకృష్ణ నిట్టూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుంటుంబాలకు ఆర్థిక చేయూత 'కళ్యాణలక్ష్మి'

**66మంది లబ్దిదారులకు రూ.66.07లక్షల విలువచేసే చెక్కులు పంపిణి..**
**పేదకుటుంబాల భాధ్యతను ప్రభుత్వం స్వీకరించడం అభినందనీయం..**
**ఇచ్చిన హామీకి కట్టుబడి రూ.100116 అమలు చేస్తున్న ప్రభుత్వం..**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు..**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్4/అక్షరం న్యూస్ :**



ఆడపల్లలను కన్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ఆర్థిక భరోసా అని, ఈ పథకంతో ఆడపిల్లలు సగౌరవంగా మెట్టింట్లో అడుగుపెడుతున్నారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ఎంపికైన 66 లబ్దిదారులకు రూ.66,07,656ల విలువగల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో అయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్లల జీవితాలకు భరోసా కల్పిస్తోందని అన్నారు. లబ్దిదారులకు రూ.1,00,116లు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహ భాద్యతను ప్రభుత్వం స్వీకరించడం అభినందనీయమని అన్నారు. పథకం అమలులో సాంకేతిక లోపాలుంటే సరిచేసి త్వరితగతిన ఆర్థికచేయూత అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఛైర్ పర్సన్ కే సీతామహాలక్ష్మీ, తహశీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 'సెబి చీఫ్‌కు వేతనం చెల్లించడం లేదు'..

## -కాంగ్రెస్ ఆరోపణలపై ఐసీఐసీఐ బ్యాంక్




ఢిల్లీ: సెబీ చీఫ్ మాధబి పురీ బచ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై ఐసీఐసీఐ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ నుంచి రిటైరయ్యాక ఆమెకు తాము ఎలాంటి వేతన చెల్లింపులూ చేయడం లేదని పేర్కొంది. ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లూ కేటాయించలేదని తెలిపింది. సెబీ చీఫ్‌గా ఉన్న మాధబి పురీ బచ్‌కు ఐసీఐసీఐ బ్యాంక్ రూ.16.8 కోట్ల మేర వేతనంగా చెల్లించిందంటూ కాంగ్రెస్ పార్టీ ఈ ఉదయం ఆరోపించిన నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఈ విధంగా స్పందించింది. "ఐసీఐసీఐ బ్యాంక్ గానీ, గ్రూప్ కంపెనీలు గానీ మాధబి పురీ బచ్‌కు రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి వేతనం చెల్లించడంలేదు. ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లను కేటాయించలేదు. పదవీ విరమణ ప్రయోజనాలు మినహా బ్యాంక్ నుంచి ఎలాంటి చెల్లింపులూ జరగడం లేదు. 2013 అక్టోబర్ 31న ఆమె బ్యాంక్ నుంచి పదవీ విరమణ పొందారు" అని ఐసీఐసీఐ బ్యాంక్ వివరణ ఇచ్చింది. బ్యాంక్‌లో పనిచేసిన కాలంలో ఐసీఐసీఐ గ్రూపు నుంచి పాలసీ నిబంధనలకు అనుగుణంగా వేతనం, పదవీ విరమణ ప్రయోజనాలు, బోనస్‌లు, ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు మాధబి పొందారని ఐసీఐసీఐ పేర్కొంది. బ్యాంక్ స్టాక్ ఆప్షన్ల నిబంధనల ప్రకారం.. కేటాయింపు తేదీ నుంచి రాబోయే కొన్ని సంవత్సరాల వరకు ఇవి ఉంటాయని తెలిపింది. వీటిని రిటైర్డ్ ఉద్యోగులు సహా, ఇతర ఉద్యోగులు 10 ఏళ్ల వరకు ఎప్పుడైనా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఐసీఐసీఐ తెలిపింది. మాధబికి చేసిన తమ బ్యాంకు చేసిన చెల్లింపులు కేవలం ఆమె పదవీ విరమణ ప్రయోజనాలు మాత్రమేనని బ్యాంక్ తెలిపింది. ఇందులో కొన్ని స్టాక్ ఆప్షన్లు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం.. స్టాక్ ఆప్షన్లను వినియోగించిన రోజు స్టాక్ ధర, కేటాయింపు ధర మధ్య వ్యత్యాసం పెర్క్విజిట్ ఆదాయంగా పరిగణిస్తారని ఐసీఐసీఐ తెలిపింది. అది ఉద్యోగుల ఫారం- 16లోని పార్ట్-బిలో ప్రతిబింబిస్తుందని తెలిపింది.

# రూ.3,307 కోట్లతో కేనెస్ సెమీ కండక్టర్ ప్లాంటు




ఢిల్లీ: గుజరాత్‌లోని సనంద్‌లో కేనెస్ రూ.3,307 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలనుకున్న సెమీ కండక్టర్ ప్లాంట్ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్లాంట్‌లో రోజుకు 63 లక్షల చిప్‌లు తయారు చేసే సామర్థ్యం ఉంటుందని ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 'సనంద్‌లో 46 ఎకరాల్లో కేనెస్ భారీ ప్లాంట్ ఏర్పాటుకు సోమవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక్కడ ఉత్పత్తి చేసే చిప్‌ల్లో అధిక భాగం కేనెస్ ఇండస్ట్రీస్‌కు వెళతాయి' అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ రంగానికి సంబంధించిన చిప్‌లను కూడా ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే సనంద్‌లో కంపెనీ భూసేకరణ చేసింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనుంది. వాహనాలు, గృహోపకరణాల్లో వినియోగించే చిప్‌లను కూడా ఈ ప్లాంట్‌లో తయారు చేయనున్నారు. టాటా ప్లాంట్‌కు భూ సేకరణ పూర్తి: తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్ప్ (పీఎస్ఎంసీ) భాగస్వామ్యంతో టాటా ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ ఫ్యాబ్‌ను ధోలేరాలో ఏర్పాటు చేస్తున్న సంగతి విదితమే. రూ.91,000 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మాణం కోసం ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని తెలిపారు. లాజిక్, మెమోరీ ఫౌండ్రీ విభాగాల్లో అనుభవం కలిగిన పీఎస్ఎంసీకి తైవాన్‌లో 6 సెమీకండక్టర్ ఫౌండ్రీస్ ఉన్నాయి. యువతకు ఉపాధి: 'సెమీకండక్టర్లకు కేంద్రంగా మారేందుకు మన దేశం చేస్తున్న ప్రయత్నాలకు మరొక ప్రోత్సాహం లభించింది. సనంద్‌లో ఏర్పాటు చేయనున్న ఈ ప్లాంట్ అనేక రంగాలకు సేవలు అందించడమే కాకుండా, యువతకు ఉపాధి కల్పిస్తుంద'ని ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 25,259

అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 40.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 82,504 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 17.90 పాయింట్ల నష్టంతో 25,259 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.94 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, గ్రాసిమ్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీల్యాబ్స్, టైటాన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. సోమవారం విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.1,735 కోట్లు, దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.356 కోట్ల మేర కొనుగోళ్లు జరిపారు. ఆసియా పసిఫిక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా కొనసాగుతున్నాయి. జపాన్ నిక్కీ 0.24శాతం, దక్షిణకొరియా కోస్పి 0.11శాతం లాభాల్లో ఉండగా.. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.11శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.12శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి.



# అజీర్ పండ్లు ఎక్కువగా తింటున్నారా? అయితే చాలా ప్రమాదం..!



అంజీర్‌లో ఉండే ఆక్సిలేట్ శరీరంలో కాల్షియంను సంగ్రహించడం వల్ల కాల్షియం కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది. అంజీర్ తినడం వల్ల శరీరంలో సల్ఫైట్ పెరుగుతుంది. దాంతో మైగ్రెయిన్ ఎటాక్ రావచ్చు. అయితే, ఇది అంజీర్ అతిగా తినడం వల్లే వస్తుందని చెబుతున్నారు. అంజీర్‌తో కలిగే ఈ దుష్పరిణామాలు వాటిని అతిగా తిన్నప్పుడే ఉంటాయి. ఏదైనా ఎలర్జీ సమస్యలతో బాధపడేవాళ్లు అంజీర్ తినకూడదు. అంజీర్ తినడం వల్ల వాటి గింజలు పేగులలో చిక్కుకుంటాయి. ఇవి లివర్‌ను దెబ్బతీసే ప్రమాదం కూడా లేకపోలేదు అంటున్నారు నిపుణులు. అంజీర్ అతిగా తినడం వల్ల పళ్లలో కీటాణువులు రావచ్చు. అందుకే మితంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. అంజీర్‌లో షుగర్ కంటెంట్ ఉంటుంది. అందుకే అతిగా తింటే మధుమేహం వ్యాధిగ్రస్థులకు మంచిది కాదు. ఐరన్ పుష్కలంగా ఉండే అంజీర్ తినడం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అంజీర్ అతిగా తింటే, వాటిలో పీచు పదార్థం కారణంగా గ్యాస్, ఉబ్బరం ఏర్పడుతుంది. సర్జరీ తర్వాత అంజీర్ తింటే, స్టమక్ బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది. అంజీర్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తింటే షుగర్ పేషెంట్ల ఆరోగ్యం దెబ్బతినవచ్చు. అలర్జీ సమస్యలు ఉన్నవారు అంజీర్ అస్సలు తినకూడదు. ఏదైనా సర్జరీ చేయించుకున్న వ్యక్తులు వీటిని తినే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా ఇదే రూల్ ఫాలో అవ్వాలి. డయాబెటిస్ రోగులు అంజీర్‌ను లిమిటెడ్‌గా తినాలి.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానికి ఉపయోగపడుతుంటాయి. తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది. గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి. టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి.

కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.

# గోరింట పండింది!



'మందారంలా పూస్తే మంచి మొగుడొస్తాడు... గన్నేరులా పూస్తే కలవాడొస్తాడు...' అంటూ అరచేతి మీద పండిన గోరింట రంగును పొగుడుతూ పాటలందు కుంటారు అమ్మాయిలందరూ. ఆ పాటలోని మాటల్లో నిజమెంతున్నా- అరచేతిలో పూసిన ఎర్రటి గోరింటాకు మాత్రం అతివల్ని అందంగా మెరిపిస్తుంది, ఆనందంతో మురిపిస్తుంది. పండుగైనా, వేడుకొచ్చినా, ఆషాఢమైనా... కచ్చితంగా అమ్మాయిల అరచేతుల్లో గోరింటాకు పండాల్సిందే. ఇంకా దాని విశేషాలెన్నో...

బోసి నవ్వుల బుజ్జాయి చిట్టి చేతిలోకి గోరింటాకు పెట్టి ఎర్ర జాబిలిని తెప్పిస్తే, పట్టుపావడాతో ముస్తాబైన అమ్మాయి అరచేతుల నిండా వంపులు తిరిగిన పూల తీగల మెహందీ డిజైన్ వేస్తే, కాబోయే పెళ్లికూతురు ముస్తాబులో సిందూరంలా పండిన పెళ్లి పల్లకీ హెన్నాను భాగం చేస్తే... చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. అంతగా అందంలో భాగమైంది కాబట్టే- పిల్లల నుంచి పెద్దల వరకూ గోరింటాకు మీద అంతలా మనసు పారేసుకుంటారు. ప్రతి అలంకరణలోనూ మెహందీనీ జతచేసుకుంటారు. ఈ ఇష్టాన్ని రెట్టింపు చేయడానికే సరికొత్త మెహందీలూ, హెన్నా పరికరాలూ, గోరింటాకు ఉత్పత్తులూ వచ్చేశాయి. ఇంత డిమాండు ఉన్న ఈ గోరింటాకు ఎక్కడి నుంచి ఎక్కువగా వస్తోందీ... ఇప్పుడే ఎందుకు పెట్టుకోవాలి... చూద్దాం రండి! హెయిర్ డైల్లోని రసాయనాలు- జుట్టుకీ, చర్మానికీ హాని చేస్తాయంటూ చాలామంది సహజ హెయిర్‌ప్యాకుల్ని వేసుకుంటారు. అందుకు గోరింటాకు పొడిని తయారుచేసుకుని ఇనుప పాత్రలో టీ లేదా కాఫీ డికాక్షన్ లాంటివి కలిపి ఆ ప్యాక్‌ని సిద్ధం చేసుకోవాలి. ఆ తతంగమేమీ లేకుండా కావాల్సినప్పుడు క్షణాల్లో హెన్నా ప్యాక్ వేసుకునేలా 'హెన్నా పేస్ట్' వచ్చింది. కావాలంటే ఉసిరి, మందార, మెంతి... ఇలా ఇతర పొడులతో కలిపి పెట్టుకోవడానికి హెన్నా పౌడరూ అందుబాటులో ఉంది. వీటితోపాటూ వేడినీళ్లు పోస్తే పేస్టులా తయారయ్యే 'నేచురల్ హెన్నా హెయిర్ డై క్యూబ్స్' కూడా ఉన్నాయి. అంతేకాదు, గోరింటాకులోని ఔషధగుణాలతో వెంట్రుకలు- మెరుపూ, మృదుత్వాన్నీ సంతరించుకుంటాయంటూ మార్కెట్లోకి రకరకాల 'హెన్నా హెయిర్ ఆయిల్స్, షాంపూలూ, సబ్బులూ' వచ్చాయి. సహజసిద్ధమైన ఈ గోరింటాకు ఉత్పత్తుల్లో మన అవసరాన్ని బట్టి ఎంచుకోవచ్చు. ఒకసారి అమ్మను అడిగి చూడండి... ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడానికి ఎంత శ్రమ పడేవారో. ఆకు కోసుకు వచ్చి, రోట్లో రుబ్బి చేతులకు పెట్టేవారు. అలా పెట్టాక అది ఎర్రగా పండాలంటే కొన్ని గంటలు కదలకుండా కూర్చుని ఓపిగ్గా ఎదురు చూడక తప్పేది కాదు. అయితే కాలంతోపాటే గోరింటాకు మారుతూ వచ్చింది. క్షణాల్లో చేతుల మీద సరికొత్త డిజైన్లను తీసుకొచ్చే 'కోన్'లా తయారైంది. అంతేనా ఆ డిజైన్లలోని వైవిధ్యాన్ని రంగుల్లో చూపించడానికి 'కలర్ హెన్నా కోన్స్'లానూ వచ్చేసింది. 'మెహందీ ఎప్పుడూ ఎర్రగానే పండాలా వేసిన డిజైన్లకు తగ్గట్టు ఆకులు పచ్చగా, పువ్వులు రంగుల్లో పండితే బాగుంటుంది కదా' అని ఏ అమ్మాయి గట్టిగా కోరుకుందో కానీ- ఆకుపచ్చ, గులాబీ, నీలం... ఇలా రంగు రంగుల్లో ఈ కలర్ కోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా అమ్మాయి అరచేతులకు అదనపు మెరుపులు తెచ్చే గోటి రంగుల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా మెరిసిపోతూ గోరింటాకు- 'నెయిల్ హెన్నా'లా మారింది. చేతిలో మెహందీ డిజైన్లు పెట్టుకున్నట్టే గోళ్లకూ ఈ నెయిల్ హెన్నాను అద్దితే చాలు. ఎరుపు, ముదురు ఎరుపు, మెరూన్ రంగుల్లో చేతి గోళ్లు ఆకట్టుకుంటాయి. రసాయనాలు లేకుండా గోరింటాకు రంగులో కనిపించడమే వీటి ప్రత్యేకత.

# మృణాల్.. సో కూల్!!




టాలీవుడ్ సీతగా పాపులర్ అయ్యింది బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఫస్ట్ మూవీ సీతారామం తో మంచి క్రేజ్ సంపాదించుకుంది టాలీవుడ్ సీతగా పాపులర్ అయ్యింది బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఫస్ట్ మూవీ సీతారామం తో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన అందం, అభినయంతో సీతామహాలక్ష్మి రోల్ లో అలరించి ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా టాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడింది. వరుస సినిమా ఆఫర్లు వస్తున్నా.. ఆచితూచి సెలెక్ట్ చేసుకుంది. నానితో హాయ్ నాన్న సినిమాలో నటించి మరోసారి మెప్పించింది. ఇక విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ లో యాక్ట్ చేసిన మృణాల్ ఠాకూర్.. హ్యాట్రిక్ హిట్ సాధిస్తుందని అంతా అనుకున్నారు. కానీ కుదరలేదు. ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ రెస్పాన్స్ మాత్రమే దక్కించుకుంది. ఆ సినిమా తర్వాత తెలుగులో ఒక్క మూవీ కూడా అనౌన్స్ చేయలేదు మృణాల్. కానీ చిరంజీవి విశ్వంభరలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని టాక్. అయితే ఈమధ్య రాఘవ లారెన్స్ అనౌన్స్ చేసిన కాంచన-4లో మృణాల్ యాక్ట్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తన క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు నచ్చడంతో హారర్ కామెడీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపించింది. కానీ ఆ వార్తలు నిజం కావని లారెన్స్ క్లారిటీ ఇచ్చారు. మరోవైపు, బాలీవుడ్ లో కూడా మంచి ఆఫర్లు అందుకుంటోంది. మూవీ రిజల్ట్ తో ఎలాంటి సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే మృణాల్.. తన అందచందాలతో అలరిస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో సందడి చేస్తుంటోంది. అందాలు ఆరబోసి కుర్రాళ్ల హృదయాలను గెలుచుకుంటూ ఉంటోంది. లేటెస్ట్ గా ఇంగ్లీష్ మ్యాగ్ జైన్ %ఠష్ట్రవ్రాఘుఠశీష౨% కవర్ పేజీపై ప్రత్యక్షమైంది. ఇంటర్వ్యూలో తన గోల్స్, కెరీర్ తదితర విషయాలను మృణాల్ పంచుకుందని మ్యాగ్ జైన్ నిర్వాహకులు తెలిపారు. ఆమె గురించి రాసుకొచ్చిన లాంగ్ నోట్ ఆకట్టుకుంటోంది. అయితే మ్యాగ్ జైన్ కవర్ పేజ్ పై గ్రే కలర్ డ్రెస్ లో తళుక్కుమంది మృణాల్. అమాయకపు చూపుతో ఫిదా చేస్తోంది. ఎద అందాలతో సెగలు పుట్టిస్తోంది. అదిరిపోయే నెక్ సెట్.. ఆమె అందాన్ని మరింత పెంచింది. ప్రస్తుతం మృణాల్ పిక్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. అమ్మడు సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కూల్, స్టన్నింగ్, ఫైర్ అంటూ రచ్చరచ్చ చేస్తున్నారు. ఏ డ్రెస్ లోనైనా సూపర్ అని పొగిడేస్తున్నారు.

# అఖండ 2కి బాలయ్య పారితోషికం...!

బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఆ సమయంలోనే సీక్వెల్ చేయాలని నిర్ణయించుకున్నారు.నందమూరి బాలకృష్ణ వరుసగా అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం చేస్తున్న బాబీ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. 2025 సంక్రాంతికి బాలయ్య - బాబీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. బాబీ సినిమా తర్వాత బాలకృష్ణ చేయబోతున్న సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించబోతున్నాడు. వీరిద్దరి కాంబోలో గతంలో సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. అఖండ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం బోయపాటి అఖండ సీక్వెల్ ను బాలకృష్ణ తో చేసేందుకు రెడీ అవుతున్నాడు.బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఆ సమయంలోనే సీక్వెల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం సీక్వెల్ కోసం బోయపాటి స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడు. అదే సమయంలో సినిమా లో బాలయ్య లుక్ కోసం 3డి డిజైన్ లు రెడీ చేయిస్తున్నాడు. సినిమా రెగ్యులర్ షూటింగ్ అతి త్వరలోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో అఖండ 2 సినిమా కోసం బాలయ్య కెరీర్ లోనే అత్యధిక పారితోషికంను అందుకోబోతున్నారు అనే వార్తలు వస్తున్నాయి.బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాతో పాటు ప్రస్తుతం చేస్తున్న బాబీ సినిమాకూ కాస్త అటు ఇటుగా రూ.20 కోట్ల పారితోషికం ను అందుకున్నాడు. ఈ మొత్తం ఇండస్ట్రీలో చాలా మంది యంగ్ హీరోల పారితోషికం కంటే తక్కువ. బాలయ్య అఖండ సినిమాతో పాటు భగవంత్ కేసరి సినిమాలు బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లు నమోదు చేసిన కారణంగా పారితోషికంను పెంచేశారు. బాలయ్య తన పారితోషికంను 20 కోట్ల నుంచి ఒకేసారి పది కోట్లు పెంచి అఖండ 2 కి గాను రూ.30 కోట్లలను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. డ్యుయెల్ రోల్ లో బాలకృష్ణ ఆ సినిమాలో కనిపించబోతున్నాడు అనే వార్తలు గత కొన్నాళ్లుగా వస్తున్నాయి. అఖండ 2 కి బాలకృష్ణ రూ.30 కోట్ల ను పారితోషికంగా అందుకోబోతున్న నేపథ్యంలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న టాలీవుడ్ టాప్ హీరోల జాబితాలో చోటు సంపాదించాడు. ఇంతకు ముందు వరకు నాని, రవితేజల తర్వాత స్థానంలో ఉన్న బాలకృష్ణ ఇప్పుడు వారిని క్రాస్ చేశాడని ఇండస్ట్రీ లో ప్రచారం జరుగుతోంది. అఖండ 2 సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకుని వందల కోట్ల వసూళ్లు నమోదు చేస్తే రాబోయే రోజుల్లో బాలయ్య పారితోషికం రూ.50 కోట్లు చేరినా ఆశ్చర్యం లేదు. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినిమాల్లో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయినా బాలయ్య పారితోషికం విషయంలో యంగ్ హీరోలతో పోటీ పడటం విశేషం.



# గేమ్ చేంజర్ మెగా ఫ్యాన్స్ వెయిటింగ్ తప్పదు..!



ఆచార్య తర్వాత రాం చరణ్ చేస్తున్న మెగా మూవీ గేమ్ చేంజర్. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారని తెలిసిందే ఆచార్య తర్వాత రాం చరణ్ చేస్తున్న మెగా మూవీ గేమ్ చేంజర్. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారని తెలిసిందే. శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కే ఈ సినిమా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన మార్క్ సామాజిక అంశాలతో వస్తుందని తెలుస్తుంది. పాన్ ఇండియా ఆడియన్స్ అందరినీ మెప్పించే కథ కథనాలతో ఈ సినిమా వస్తుందని. సినిమ రిజక్ట్ మీద సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నామని నిర్మాత దిల్ రాజు అంతకుముందు చెప్పారు. సందీప్ కిషన్ ఏమన్నాడంటే.. తో పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకున్న చరణ్ చేస్తున్న ఈ గేమ్ చేంజర్ మీద భారీ హైప్ ఏర్పడింది. ఈ సినిమాలో చరణ్ సరసన కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ పరంగా కూడా స్పెషల్ గా ఉండబోతుందని అంటున్నారు. శంకర్ సినిమాల్లో సాంగ్స్ ప్రత్యేకంగా ఉంటాయి. తన సినిమాలకు ఎప్పుడు రెహమాన్ ని ప్రిఫర్ చేసే శంకర్ ఈసారి థమన్ తో ప్రయోగం చేస్తున్నాడు. అయితే శంకర్ తో ఛాన్స్ అదృష్టంగా భావిస్తున్న థమన్ గేమ్ చేంజర్ కోసం నెక్స్ట్ లెవెల్ మ్యూజిక్ అందిస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమా రిలీజ్ డేట్ పై క్లారిటీ రావాల్సి ఉంది. మొన్నటిదాకా ఈ సమ్మర్ లో సినిమా వస్తుందని మెగా ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ సినిమాను అక్టోబర్ లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు కానీ లేదా అక్టోబర్ 15 దసరా ఫెస్టివల్ కి గానీ సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నారట. దసరా సీజన్ కు బాక్సాఫీస్ పై తన సత్తా చాటాలని చూస్తున్నాడు మెగా పవర్ స్టార్ రాం చరణ్. సినిమా లేట్ అయినా లేటెస్ట్ గా వస్తుందని. మెగా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గని విధంగా సినిమా ఉంటుందని అంటున్నారు మేకర్స్. చరణ్ సినిమా కోసం మొన్నటిదాకా తెలుగు రాష్ట్రాల ఆడియన్స్ మెగా ఫ్యాన్స్ మాత్రమే ఎదురుచూసే వారు. కానీ ట్రిపుల్ ఆర్ లో రామరాజు పాత్రలో తన బ్లడ్ అండ్ స్వెట్ పెట్టిన చరణ్ కి హిందీ ఆడియన్స్ కూడా అభిమానులుగా మారిపోయారు. అందుకే శంకర్ డైరెక్షన్ లో వస్తున్న గేమ్ చేంజర్ మీద భారీ క్రేజ్ ఏర్పరచుకున్నారు. మరి గేమ్ చేంజర్ విషయంలో మెగా ఫ్యాన్స్ అంచనాలు ఏమేరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి.



# అప్పటినుంచి ఎన్టీఆర్ ఆలోచన మారిందట..!




ఎన్టీఆర్ దేవర మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ అంతా ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించగా సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటించారు. పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ తో కలిసి కరణ్ జోహార్ ఒక స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చారు. కరణ్ జోహార్ యాంకర్ గా వ్యవహరించిన ఈ స్పెషల్ చిట్ చాట్ లో అటు దేవర ఇటు అలియా భట్ జిగ్రా గురించి ఎక్స్ క్లూజివ్ గా మాట్లాడారు. ఎన్టీఆర్ ఒక గొప్ప యాక్టర్ కెమెరా ముందు తారక్ అదరగొట్టేస్తాడని అలియా భట్ చెప్పింది. తమ సీన్ చేస్తున్న టైం లో చాలా సపోర్ట్ ఇచ్చారని అన్నది. అంతేకాదు ఆ సినిమా చేస్తున్న టైం లో మేము మంచి స్నేహితులుగా మారాం. బ్రహ్మాస్త్ర ఈవెంట్ చేశాక ఎన్టీఆర్ ఇంట్లోనే నైట్ డిన్నర్ చేశాం. ఆ టైం లోనే తాను ప్రెగ్నెన్సీ తో ఉన్నా అప్పుడే పుట్టే బిడ్డ పేరు గురించి కూడా చర్చించామని అన్నారు అలియా భట్.దేవర సినిమా చూసేందుకు తాను ఆసక్తిగా ఉన్నానని అన్నారు అలియా భట్. ఇక దేవర గురించి ఎన్టీఆర్ మరోసారి సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని చివరి 30 నిమిషాలు సినిమా నెక్ట్స్ లెవెల్ అని అన్నారు. దీనితో పాటు అలియా భట్ నటిస్తున్న జిగ్రా గురించి కూడా ఆమె చెప్పుకొచ్చారు.

# ప్రభాస్ రీ రిలీజ్ కన్ఫర్మ్, రాజాసాబ్ నో ఛాన్స్!

మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న రాజాసాబ్ సినిమా ఒక పక్కా కమర్షియల్ హర్రర్ కాన్సెప్ట్ మూవీగా తెలుస్తోంది.ప్రభాస్ గడచిన పదేళ్లుగా వరుసగా భారీ చిత్రాలు చేస్తున్నాడు. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా సూపర్ స్టార్ గా నిలిచిన ప్రభాస్ ఆ వెంటనే భారీ బడ్జెట్ చిత్రాలైన సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ మూడు సినిమాలు నిరాశ పరిచినా సలార్, కల్కి సినిమాలతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ లను మరోసారి దక్కించుకుని ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకతను నిరూపించుకున్నాడు. ఈ సమయంలో ఆయన నటిస్తున్న మూవీ రాజా సాబ్. ప్రభాస్ ఈ మధ్య కాలంలో చేసిన సినిమాలతో పోల్చితే ఇది కాస్త తక్కువ బడ్జెట్ సినిమా అనే చర్చ జరుగుతోంది.మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న రాజాసాబ్ సినిమా ఒక పక్కా కమర్షియల్ హర్రర్ కాన్సెప్ట్ మూవీగా తెలుస్తోంది. ముగ్గురు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రభాస్ లుక్ ఇప్పటికే రివీల్ అవ్వడంతో ఫ్యాన్స్ అంతా సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూస్తున్నారు. సినిమా చిత్రీకరణ ప్రారంభం అయిన సమయంలో పెద్దగా క్రేజ్ లేదు, కానీ ఇప్పుడు రాజా సాబ్ ఈజీగా రూ.500 కోట్ల వసూళ్లు సాధించడం ఖాయం అనే నమ్మకంను ప్రభాస్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.వచ్చే నెలలో ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 23న రాజా సాబ్ సినిమా టీజర్ రాబోతుందనే వార్తలు జోరుగా వచ్చాయి. కానీ మారుతి టీం కి సంబంధించిన వారు రాజా సాబ్ సినిమా టీజర్ రాబోతుంది అనే వార్తల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికి రాజాసాబ్ నుంచి ఎలాంటి అప్డేట్ రావడంలేదని తేల్చి చెప్పారు. అయితే సీతారామం దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా చేస్తున్న ఫౌజీ సినిమా నుంచి మాత్రం ఒక వీడియో దసరా సందర్భంగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ప్రభాస్ బర్త్ డే కి ఆయన హిట్ మూవీ రీ రిలీజ్ కి రెడీ అవుతోంది.ఈ మధ్య కాలంలో చాలా మంది స్టార్ హీరోల హిట్ సినిమా లు రీ రిలీజ్ అవుతున్నాయి. ప్రభాస్ నటించిన సినిమాలు సైతం రీ రిలీజ్ అయ్యాయి. ఇప్పుడు ప్రభాస్ హిట్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్ రీ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. కాజల్ హీరోయిన్ గా నటించిన ఆ సినిమా ప్రభాస్ ను ఫ్యామిలీ ఆడియన్స్ కి చేరువ చేసింది. ఇప్పుడు ఆ సినిమా రీ రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ పుట్టిన రోజుకు రాజా సాబ్ టీజర్ రాకపోయినా మిస్టర్ పర్ఫెక్ట్ రీ రిలీజ్ కి సిద్ధం అవ్వడంతో ఫ్యాన్స్ కాస్త సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాజాసాబ్ నుంచి టీజర్ దీపావళి లేదా సంక్రాంతికి వస్తుందేమో చూడాలి.

## ఆర్య క్షత్రియ భవన్ లోదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 4:** విజయ దశమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం రెండవ రోజుకు చేరుకన్నాయి. మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ భవనం ముందు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పాడి పంటలతో పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు కార్యక్రమంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, బుస్వారి భానుజీ, చీమలపాటి రవీందర్, రఘుజి, చీమలపాటి మధు తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటిని సన్మానించిన బొలిశెట్టి నరసింహారావు



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక,అక్టోబర్04(అక్షరంన్యూస్):** హైదరాబాదులో సెక్రటేరియట్ ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా మంత్రి పొంగిలేటి ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొలిశెట్టి నరసింహారావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిజాయితీకి నిబద్ధతకు మారుపేరు అని ఆయన చేసిన సేవలు తెలంగాణ వ్యాప్తంగా కనిపిస్తాయని పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి విలువలకు ప్రాధాన్యత ఉన్న వ్యక్తి పేదల పక్షాన నిలబడి సమస్యపై వెంటనే పరిష్కరించే సత్తా ఉన్న నాయకుడు యువకుడు ఎంతో మంది రాజకీయ నాయకులకు ఆదర్శవంతుడు ఎక్కడ రాజీలేని తత్వం ఏ సమస్య పైన సున్నితంగా పరిష్కరించే విధానం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంతం అన్నారు.

పేదోడి ఇంటికి వెళ్లి పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించి వారి కష్టాలను తీర్చేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న మహారాజు 10 సంవత్సరాలు తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఎక్కడ వదలక ప్రజల తరపున పోరాటం చేసి ఎన్నో అవమానాలు ఎదుర్కొని భరించి జనాల మధ్యన నిలిచిన జననేత జననాయకుడు ఎదుటివారి మనసును ఇబ్బంది పెట్టక కష్టం వచ్చిందంటే నీకు తోడుగా ఈ శీనన్న అండగా ఉంటానని భరోసా కల్పించి వారి మనసులలో ఆనందాన్ని నింపే అభ్యుదయవాది మహోన్నత వ్యక్తి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డికి సమూచిత స్థానం ఇచ్చి గౌరవించిన తీరు అమోఘమైనది

రెవిన్యూ శాఖ మంత్రిగాపదవి ఇచ్చి తన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వానికి ఎప్పుడు కృతజ్ఞతలు తెలియజేస్తానని బొలిశెట్టి నరసింహారావు అన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలో గుండ్లపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి కుమార్ రెడ్డి సంవత్సరం నుండి మద్యానికి అలవాటు పడి అనారోగ్యం పాడి మానసికంగా బాధపడుతూ జీవితం పై విరెక్కించింది బుధవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందాడ ని మృతుడి కొడుకు శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ ఎస్ తరపున కృషి

**- మున్సిపల్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 04/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా బీఆర్ ఎస్ పార్టీ తరపున స్పందించి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా డాలర్ హిల్స్ కాలనీ, ఖిద్రా కాలనీ దగ్గర బూస్టర్ నిర్మించడం, ఆ బూస్టర్ ట్రాన్స్ఫార్మర్ వినియోగంలో లేకపోవడంతో 18 వ డివిజన్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా బీఆర్ ఎస్ పార్టీ తరపున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బీఆర్ ఎస్ పార్టీ తరపున ఎంతటి సమస్యను అయినా అధికారులకు వివరించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున అండగా ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగాళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, మహమ్మద్ కలీం, షేక్ ఆరిఫ్, సంగం శ్రీకాంత్, యలాల కిరణ్, జైరాం, రేఖ, అశ్వక్ అలీ, ఈదులకంటి మహేష్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జీఎంఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం





**మెదక్ బ్యూరో /కల్హేర్/అక్టోబర్ 04(అక్షరం న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మార్డి గ్రామానికి చెందిన లొద్దా విట్టల్ అంత్యక్రియలకు జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ హాజరైయ్యారు..మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత క్రియలకు ఆర్థిక సహాయం అందించారు.. క్షమిచ్చు, %ఇ%ఆయనతో పాటు కిష్టపూర్ తాజా మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, మార్డి వార్డ్ మెంబెర్ సాయిలు, గుబ్బపు శ్రీనివాస్,సంతోష్ నాయక్, శ్రీనివాస్ సాగర్, సింగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుబ్బపు మచ్చేందర్ స్వగ్రామం కల్హేర్ మండల్ మార్డి గ్రామానికి చెందిన కాసగాళ్ల దావీద్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు... వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు... ఈ కారీక్రమంలో కిష్టపూర్ తాజా మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, మార్డి వార్డ్ మెంబెర్ సాయిలు, గుబ్బపు శ్రీనివాస్,సంతోష్ నాయక్, శ్రీనివాస్ సాగర్, సింగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రజలకు కోర్టు సేవలు ఆర్డీవో గంగయ్య





**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రానికి న్యాయస్థానం మంజూరు కావడంతో న్యాయ తోస్థానం నిర్వహించే భవనాన్ని పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా భవన సముదాయాన్ని పార్కింగ్ స్థలాన్ని దాని యొక్క స్థితిగతులను పరిశీలన చేశారు అనంతరం ఓదెలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పరిశీలన చేశారు అనంతరం ఆర్డిఓ గంగయ్య మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండలాల ప్రజలకు త్వరలోనే న్యాయ సేవలు అందుతాయని. రెండు మండలాకు సుల్తానాబాద్ గాని పెద్దపల్లి గాని చాలా దూరం ఉండడం వల్ల అనేక కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని అదేవిధంగా రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల కేసులకు లేటుగా వెళ్లడంతో కేసులు పెండింగ్ కావడం వలన అనేకంగా కేసులు పేరుకు పోయాయని వాటిని గుర్తించి ఓదెల మండలానికి న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో న్యాయం జరిగే విధంగా ఉంటది అనే ఉద్దేశంతో ఇక్కడ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ఏర్పాట్లు పూర్తిగా పరిశీలన చేయడం వాటిని పై అధికారులకు పంపించడం జరుగుతుందని త్వరలోనే రెండు మండలాల ప్రజలకు కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామాతోటలతో రైతులకు అధిక లాభం

**- ఏవో భాస్కర్**



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్):** ఆయిల్ ఫామ్ తోటతో రైతులకు ఎంతో లాభదాయకమని అగ్రికల్చర్ మండల అధికారి భాస్కర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మండలంలోని హరిపురం గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు సాగు చేసుకోవాలని ఆయిల్ ఫామ్ తోటతో రైతులకు ఎంతో లాభదాయకమని అదేవిధంగా.రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగుకు మొక్కకు 20 రూపాయల చొప్పున ఎకరాకు 57 మొక్కలు అవసరం అవుతాయి అన్నారు. మొక్క పూర్తి ధర 220 రూపాయలు, ఒక మొక్క కి రైతు ధర 20 రూపాయలు డిడి కట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలు కూడా వేసి అదనపు ఆదాయం పొందవచ్చు అని ఈ ఆయిల్ పామ్ పెట్టిన రైతుకు .కంపెనీ ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నుండి నాలుగు సంవత్సరాల వరకు ఎకరాకు సంవత్సరానికి 4200 చొప్పున మొక్కల సంరక్షణ . క్రింద డబ్బులు రైతుకు వస్తాయి అన్నారు.ఆయిల్ పామ్ తోటలో డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించి సంబంధిత కంపెనీ పూర్తి బాధ్యతలు తీసుకుంటుంది,రైతు సోదరులు కేవలం మొక్కకు 20 రూపాయల చొప్పున డిడి కట్టాలన్నారు. భవిష్యత్తులో ఆయిల్ డిమాండ్ దృష్ట్యా ఆయిల్ ఫాం సాగు చేసినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుంది అన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణ కొరకు మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

**- బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 04/ అక్షరం న్యూస్ :** మున్సిపల్ సిబ్బంది ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 10,11, 12 వ డివిజన్ లలో తడి పొడి చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ మేరకు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి తీసుకోవాలన్నారు. ప్రజలకు ఈ మేరకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్ యాదగిరి, తౌఫీక్, నరేందర్, జగన్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 4(అక్షరం న్యూస్):** గంభరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజున జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి పాల్గొని బిజెపి సభ్యత్వ నమోదు. మండలంలో నీ వివిధ గ్రామాల్లో సభ్యత్వం పూర్తయిన పత్రాలను జిల్లా సభ్యత్వ కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి కి బిజెపి మండల కన్వీనర్ మద్దుల రాజిరెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్,సీనియర్ నాయకులు ప్రశాంత్ రావు,సివంది నారాయణ,బూత్ అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, తోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే నా కర్తవ్యం .. మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్





**మెదక్ బ్యూరో, నిజాంపేట్, అక్టోబర్ 04(అక్షరం న్యూస్):** పదవులు ముఖ్యం కాదు .. ప్రజాసేవే లక్ష్యం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం ది మెదక్ నాకు పదవులు ముఖ్యం కాదు.. ప్రజాసేవే ఎన్నో పదవులతో సమానమని మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో మల్లన్న కామన్ కోసం రూ. 1,01,111 మల్లన్న కమిటీ సభ్యులకు గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా పంజ విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ... తను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని హామీనిచ్చారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, సమాజసేవ నిమిడి ఉండాలని సూచించారు. అంతకుముందు అమ్మవారి మండపంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609